ఓం. తత్. సత్

# జ్ఞాన సూత్రం

బ్రహ్మర్షి శ్రీ శ్రీ శ్రీ స్వామిరామానంద
పరమహంసవారిచే విరచితము

ప్రచురణ :
శ్రీ రామానంద యోగజ్ఞానాశ్రమము

(రిజిష్టర్డు)

కామన్న వలస - 535578
(బాడంగి మండలం) విజయనగరం జిల్లా.
భవానీపురం ॥ విజయవాడ -1.
ఫోన్ - 08944-58254

ఓం తత్ సత్

# జ్ఞానసూత్రం

బ్రహ్మము స్వసిద్ధముగా ప్రకాశముగలదై, నాశములేనిదై, షడ్భావ వికారములు లేనిదైనందున ఒకానొకప్పుడు, వృద్ధిక్షయాదులు పొందనేరదు. గనుక పరబ్రహ్మమునుండి వేరుకాని జ్ఞానము నశించుట, వృద్ధినొందుటయనునది ఎన్నడును జరగనేరదు. అట్లు జరిగినయెడల బ్రహ్మముగూడా నశించునని అంగీకరించి తీరవలెను. సూర్యునినుండి వేరుకాని తన ప్రకాశమునకు వృద్ధిక్షయాదులు కలుగవలెనన్న సూర్యునికి వృద్ధిక్షయాదులుండి తీరవలెను. ఎట్లనగా చంద్రునియందు వృద్ధిక్షయాదులుండుట వలననే తన ప్రకాశముగూడ వృద్ధిక్షయాదులనను బొందుట లోకములో అనుభవ సిద్ధముగానున్నది. మరియు లోకములో షడ్భావ వికారములు లేనందున నదినశించుచున్నవి, నిత్యుడు, శాశ్వతుడు, పురాణుడు, అవ్యయుడు-అని శ్రుతిపలుకుచున్నది. గనుక తన ప్రకాశమైన జ్ఞానముగూడ, మలినము లేకుండ సర్వదా ప్రకాశించుచునే యుండును. అందుచే జా&ఒనము అభివృద్ధినొందిన యెడల అజ్ఞానము నశించునని చెప్పుటలో అర్థములేదు. గాని సూర్యుడు, మేఘముచేత కప్పబడియున్నందున స్వయముగా ప్రకాశించుచున్నను, ఆ ప్రకాశము చక్కగా ఎట్లు కనిపించుటలేదో, ఆలాగుననే ఆత్మయొక్క ప్రకాశము అయిన జ్ఞానము, అజ్ఞానముచే నావరింపబడినందున బాగుగా ప్రకావించుట భగవద్గీత :-

"అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవ:"

అజ్ఞానమనగా యదార్ధవస్తుగ్రాహ్యము లేకపోవుట. ఇది కామక్రోధాదులచే  గలుగుచుండును. ఈ కామక్రోధాదులు అంత:కరణమునందున్న రజోగుణమునందుద్భవించి మోక్షమునకు శత్రువులుగానున్నవి. గనుక ఈ శత్రువులను నాశనము చేసినందున సుఖమైన మోక్షముకలుగును. ఈ లోకములోగూడ మనము శత్రువు లేనియెడల నిర్భయముగా సుఖముగా నుండుట అనుభవసిద్ధము.

"త్రివిధంనరకస్యేదం ద్వారం నాశన మాత్మన:"
కామక్రోధస్తథాలోభస్తస్మాదేతత్రయంత్యతేజ్" ॥ గీత ॥

కామము,క్రోధము,లోభము ఈ మూడును ఆత్మను నాశనము చేయునట్టివి.అవి నరకప్రాప్తికి హేతువులు గనుక వానిని విడిచి పెట్టవలయునను. నరకమనగా జననమరణాదులచే గలుగు సుఖదు:ఖాదులు.

కనుక మొదట కామము, ఈ కామమువలన క్రోధమును రజోగుణము నుండి యుద్భవించినవి. ఇది త&ఋప్తిలేనిదియు, పాపమునకు కారణమైనదియు, మోక్షమునకు శత్రువనియు తెలిసికొనవలయును.

"కామఏషక్రోధఏష రజోగుణ సముద్భవ: ।
మహాశనో మహాపాప్మా, విద్ధేనమిహ వైరిణం" ॥
"అమృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।
కామరూపేణ కౌంతేయ దుష్పూరేణానలేనచ"॥

గనుక జ్ఞానమునే ఆవరించినదై, జ్ఞానులకు సదా శత్రువై, విషయాదులచే నిండియు నిండనిదై, అగ్నివలె తృప్తినొందనిదై, ఆశారూపమైన ఈకామమును జయించినందున అమృతత్వమగు మోక్షము సిద్ధించును.

యస్యసర్వేసమారంభా: కామ యస్యహృదిశ్రిత:
అథ మర్త్యోమృతమశ్నుతే ॥

తా ॥ ఎవని సర్వాభీష్టములనను సంకల్పకాలమునందే నశించునో ఆ మానవుడు అమృతత్త్వమును పొందును. మరియు -

"తృష్ణఏవహి సంసారో తన్నాశో మోక్ష ఉచ్యతే."

కామమే సంసారము గనుక దాని నాశనమే మోక్షము. గనుక ఇంద్రియములు, మనస్సు, బుద్ధి(అంత:కరణము) ఇవి కామమునకు కారణమైయున్నవి.ఈ యింద్రియాదులను ఆశ్రయించి జ్ఞానమును కప్పివైచి జీవిని మోహింపజేయును.

ఇంద్రియాణి మనోబుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే ।
ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్ ॥ ॥ గీత ॥

గనుక జ్ఞానము బాగుగా ప్రకాశించవలెనన్న దాని యుపాధులైన ఇంద్రియాదులను, ఇంద్రియాదుల వృత్తులకు కారణమైన మనస్సును, అవశ్యముగా నిగ్రహింపవలయును. మనస్సంకల్పములేనియెడల ఇంద్రియాదులు వాని వాని విషయములందు ప్రవర్తింపజాలవు. ఇంద్రియ వ్యాపారము లేనందున వాసనలుండజాలవు.

వాసనలనగా "దర్శనశ్రవణా ఇతివాసనా:". శ్రుతి -

చూచి వినిన దానిని మనస్సు మరల జ్ఞప్తికి తెచ్చుకొనగలుగును.ఎన్నడును చూచి, విననివానిని మరల చింతించలేదు గనుక వాసనలవలన మనస్సును, మనస్సువలన వాసనలును గలుగుచుండును. మనస్సంకల్పము లేనియెడల వాసనలును గలుగజాలవు. గనుక వాసనాక్షయమే మోక్షమని శ్రుతి పలుకుచున్నది.

"వాసనాపి క్షయో మోక్షస్స జీవన్ముక్తిర్వేశిష్యతే" (ఆధ్యాత్మోపనిషత్)

మరియును ఇంద్రియాదులను నిరోధించినయెడల తనయందున్న ఆత్మను దర్శించగలడు.

"ఇంద్రియాణం నిరోదేన దేహేపశ్యంతి మానవా :- ॥ ఉత్తరగీత ॥

ఇంద్రియచాపల్యము గలవాడు అవివేకుడని చెప్పబడును. అనగా ఇంద్రియలోలుడు పశువని పిలువబడును.

"ఇంరదియాణి పశూన్ హత్వా ఆత్మన్యైవతు తుష్యతి" ॥ శ్రుతి ॥

గనుక పశుబుద్ధిని గలుగజేయుచున్న ఇంద్రియములను అరికట్టినందున ఆనందము కలుగును అని పై శ్రుత్యర్థము.

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోనువిధీయతే ।
తదస్యహరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి ॥
యతతో హ్యపికౌంతేయ పురుషస్య విపశ్చిత: ॥
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభంమన: ॥
నాస్తి బుద్ధిరయుక్తస్య నచాయుక్తస్య భావనా ॥
సచాభావయత: శాంతి రశాంతస్యకుత: సుఖమ్ ॥

తా ॥ విషయాదులయందు ప్రవేశించుచున్న అవశీకృతమైన ఇంద్రియాదులలో నొక ఇంద్రియమునందైనను మనస్సు అనుగమించినయెడల, ఆ ఒక్క ఇంద్రియమే మనస్సు యొక్క వివేకమును సముద్రమందున్న ఏడను గాలితీసుకొనిపోయి నాశనము చేయునటులనే నాశనము చేయును. మోక్షముకొరకు ప్రయత్నము చేయుచున్న వివేకియొక్క మనస్సును గూడ, ఇంద్రియములు బలాత్కారముగా విషయాలయందు బ్రవేసింపజేయయును. వివేకియొక్క మనస్సు అని చెప్పుటవలన ఇంద్రియనిగ్రహము లేని ఆత్మవిచారణ నిష్ప్రయోజనమని వ్యక్తము. అందువలన ఇంద్రియాదులను స్వాధీనము చేయనివానికి ఆత్మస్వరూప జ్ఞానము కలుగనేరదు. ఆత్మధ్యానము చేయనివానికి ఆత్మయందు చిత్తోపరమమును గలుగదు. చిత్తోపరమము లేనివానికి మోక్షము సిద్ధింపదని పై గీతార్థములు. మరియును -

"ఇంద్రియాణాంతు సర్వేషు యుద్యేకం క్షరద్రియం
తేనాస్యక్షరతి ప్రజ్ఞాదృతే పాత్రాది షూదకం." మనుస్మృతి

తా ॥ చిల్లుగల కుండయందున్న నీళ్ళు, ఆ కుండకుగల కన్నము లన్నియు మూయబడి ఒక్కకన్నము మాత్రము శేషించినను అందలి నీరంతయు ఏవిధముగా కారిపోయి కుండ మాత్రము శేషించియుండునో అటులనే ఇంద్రియాదులన్నిటిలోనొక్క ఇంద్రియమునైనను స్వాధీనముచేయక మిగిల్చిన యెడల మనుష్యుని జ్ఞానము పూర్తిగా నశించి అవివేకము మాత్రమే మిగులును.గనుక మనస్సును, ఇంద్రియాదులను నిగ్రహించుటయే తప్పనియు, దీనికంటే శ్రేష్ఠమైన ధర్మము మరియొకటి లేదనియు వసిష్ఠమహర్షి బోధించియున్నాడు.

మనసశ్చేంద్రియాణాంచ ఏకాగ్రం పరమంతప:
తజ్జాయసర్వధర్మేభ్య: సధర్మ: పరముచ్యతే ॥ మహాభారతం

ఏ యోగి అద్వైతుడై ఎల్లభూతములయందున్న నన్ను పూజించుచున్నాడో అట్టివాడు అనేక ప్రకారములుగా వర్తించువాడైనను, నా యందే వర్తించుచున్నాడు.

"యస్మిన్ త్సర్వాణి భూతాని ఆత్మవాభూ ద్విధానత :,
తత్రకోమోహకశ్శోక: ఏకత్వమనుపశ్యత : ॥ ॥ శ్రుతి ॥

బ్రహ్మాత్మైక్యజ్ఞానముగల పురుషునకు బ్రహ్మాదిస్తంభ పర్యంతముగల భూతములు మిధ్యగాను, ఆత్మయే స్వరూపమాత్రముగను దోచును. మాయావిలాసముగల అజ్ఞానమును, ఆ యజ్ఞాన సంబంధములగు సుఖదు:ఖములు నుండవు అని యభిప్రాయము ఈ అద్వైతజ్ఞానమును శ్రీకృష్ణభగవాసుడు అర్జునికి బోధింపగా -

"యోయం యోగస్త్వయాప్రోక్తస్సామ్యేన మధుసూదన
ఏతస్యా హంనపశ్యామి చంచలత్వాత్ స్థితింస్థిరామ్." ॥ గీత ॥

"ఓ మధుసూధనా, నీవు బోధించిన సమత్వమనెడి యోగము అనగా సర్వత్ర బ్రహ్మదర్శనమనెడి జ్ఞానము అసాధ్యముగా నున్నది. మనసు నిలుకడలేనిది.

చంచలంహి మన: కృష్ణ ప్రమాది బలవద్దృఢం।
తస్యాహం నిగ్రహం మన్యే వామోరివ సుదుష్కరం ॥ ॥ గీత ॥

"మనసు మిగుల చంచలమైనదియు, చిక్కులు పెట్టునదియు, స్వాధీనము కానిదియుగదా ! నేనిట్టి మనస్సును నిగ్రహించుట, గాలిని నిగ్రహించచుటవలె అసాధ్యముగా దలంచుచున్నాను " అనెను.

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్
అభ్యాసేనతు కౌంతేయవైరాగ్యేణ చ గృహతే ॥ ॥ గీత ॥

అందులకు శ్రీ కృష్ణభగవానుడిట్లనెను :-

అర్జునా, మనసు చంచలమైనదియు, నిగ్రహింపశక్యము కానిదియు అననుటకు సంశయము లేదు. అయినను అభ్యాసముచేతను, వైరాగ్యముచేతను మనస్సును స్వాధీనము చేసుకొనవచ్చును. చిత్తము స్వాధీనము గానివానికి పైనజెప్పిన అభేదదర్శనము అసాధ్యము. గాన వశీకృతచిత్తముగలవాడుపై యుపాయము వలన ప్రయత్నించి యోగికావచ్చును, అని నాయభిప్రాయము.

అసంయతాత్మనో యోగో దుష్ప్రాప ఇతిమేమతి:
వశ్యాత్మనాతుయతథా శక్యోవాప్తు ముపాయత: ॥ ॥ గీత ॥

గనుక మనోనిగ్రహము లేనిదే బ్రహ్మాత్మైక్యశ్రవణమాత్రము చేత బ్రహ్మజ్ఞానము కలుగదని శ్రీకృష్ణభగవానుని అభిప్రాయమైయున్నది. మరియు, రామునికి వసిష్ఠమహర్షి యనేకవిధముల బ్రహ్మమును గురించి బోధించినను, చిత్తవిశ్రాంతి కలుగనందున, తన భార్యను రావణుడు తీసుకొనిపోయినపుడు దు:ఖించెనను విషయము ఆధ్యాత్మ రామాయణమందు గలదు.

# మనోనిగ్రహము మోక్షమునకు అవశ్యము

అభ్యాసమునగా

"తత:స్థితో యత్నో-అభ్యాస:"। (పతంజలి యోగసూత్రములు)

తా ॥ సర్వవృత్తులయందును మనస్సు నిశ్చలముగా నిలుచుటకొరకు చేయబడు ప్రయత్నము అభ్యాసమనబడును. "యోగశ్చిత్తవృత్తి నిరోధ: తథాద్రష్టుస్వరూపావస్థాన" చిత్తవృత్తులు యోగముచే నిరరోధింపబడును. పిదప ద్రష్టయగు ప్రత్యగాత్మకు పరమాత్మయందు నిశ్చలమగు స్థితి కలుగును. అని పతంజలి యోగసూత్రములందు చెప్పబడియున్నది. మరియు -

"యోపాన ప్రాణయోరైక్యంజీవాత్మపరమాత్మనో:"। ॥ శ్రుతి ॥

ఏది ప్రాణాపానముల ఐక్యమైయుండునో అదియే జీవాత్మపరమాత్మలయొక్క ఐక్యము.

"ప్రాణాపాఽనిశ్చయబుద్ధ్యాహృదిరుద్వాచ్ఛిత్వా ।

సర్వంసంశయబంధం విషయోత్థాన్ "॥ ॥ బ్రహ్మగీత ॥

తా ॥ ప్రాణాపాన ఐక్యములచేత నిశ్చయబుద్ధి (జ్ఞానము) కలుగును. అది భేదించినందున సంశయ బంధములను, విషయాదులును కలుగును.

ప్రాణాపానౌ సమౌకృత్వా నాసాభ్యంతర చారిణౌ ॥

యతేంద్రియ మనోబుద్ధిర్మని ర్మోక్షపరాయణ: ॥

విగేచ్ఛా భయక్రోధోయస్సదాముక్త ఏవస: ॥

తా ॥ ప్రాణాసాన వాయువులను సమానముగాచేసి, ముక్కునందు సంచరింపజేసి, ఇంద్రియములు, బుద్ధి, మనస్సు వీనిని నిరోధించి, ఇచ్ఛా, భయ, క్రోధములను విడిచిపెట్టి మోక్షమునందే శ్రద్ధ గలవాడు ముని (మననశీలుడు) అట్టివాడు జీవించి యున్నను ముక్తుడే యగును.

"చంద్రసూర్యౌ సమౌకృత్వా తయోద్యోగ: ప్రవర్తతే ।

గుణక్రియమతీతం స్యాత్ గ్రంధిత్రయ విభేదనాత్ ॥

శివశక్తి సమాయోగే జాయతే పరమాస్థి: ॥

క్షేత్రజ్ఞ: పరమాత్మాచ తయోరైక్యం యధాభవేత్ ॥ ॥ శ్రుతి ॥

చంద్రసూర్య (ప్రాణాపాన)లను రెండింటిని సమానముగా జేసి యోగాభ్యాసము చేసినయెడల గుణత్రయములను, గ్రంధి త్రయములను భేదించి, శివశక్తుల ఐక్యమును పొందగలుగును. అప్పుడే క్షేత్రజ్ఞుడైన జీవునికి,పరమాత్మకు ఐక్యము సంభవించును. శ్రుతిస్మృతులయందనేక విధములుగా చెప్పబడెను. ఇంకను -

య:ప్రానపవనస్పంద శ్చిత్తస్పందస్సఏవహి,

ప్రాణ స్పందక్షయే యత్న : ॥ కర్తవ్యో ధీమతోచ్ఛకై : ॥ వసిష్ఠవాక్యము

ప్రాణనిరోధముచేత, మనశ్చలనముచే గలుగు చిత్తవృత్తులను నిరోధించి జీవుని పరమాత్మయందైకయము చేయదగునని చెప్పబడినది. అందుచే వివేకము గలవాడు ప్రాణవాయు నిరోధము కొరకు నిశ్చయముగా ప్రయత్నింపవలెను.

ప్రాణచలన నిరోధముకొరకు, గురరుయుక్తిచేత ఉపదేశింపబడిన ప్రాణాయామము, శుచియు, మితమునగు ఆహారము, ఆసనము-వీనిని అభ్యసింపవలెను. ఆహారములు సాత్విక, రాజసిక, తామసికములు అని త్రివిధములు - వానిననుసరించిన గుణములు వానివలన గలుగును. ఏలాగుననగా కొన్ని ఆహారములు మనస్సునకు ప్రశాంతమును కలుగజేయును. మనము భుజించు ఆహారము స్థూల, మధ్య, సూక్ష్మములుగా పరిణమించును - స్థూలము మలముగాను, మధ్యమాంశము దేహమందు మాంసముగాను, పరినమించి సూక్ష్మాంశము మనస్సుకు శాంతినిగాని, అశాంతిని గాని కలిగించును.

(1) కట్వామ్ల లవణాత్యుష్ణ తీక్ణరూక్ష విదామిన: ।

ఆహారా రాజసన్యేష్టా దు:ఖ వోక మయప్రదా: ॥

యాతయామం గతరసం పూతిపర్యుషితంచ యత్

ఉచ్ఛిష్టమపిచామేధ్యం భోజనం తామసప్రియం ॥

(2) గర్వంక్రోధ మహంకారస్సతీసంగ: ప్రలాపన్ ।

అప్రియం దంభమాత్సర్యం రాజసం గునలక్షణం ॥

అజ్ఞానం మోహనిద్రాచ చాపల్యం బుద్ధిహీనతా ।

పాపిష్టం పరపీడత్వం తామసం గుణలక్షం ॥

(3) సత్యం జా&ఒనం తపోమౌనం ధృతిర్ధర్మం తితీక్షచ ।

ఉత్సాహం నిప్చలంధైర్యం సాత్వికం గుణలక్షణం ॥ ॥ గీత ॥

రజోగుణ సంబంధములగు చేదు, చింతపండు, ఉప్పు, వేడిపదార్థములు, కారము - ఇవి రజోగునమును కలుగజేయును. చల్లబడి నిలువయైనదదియు, అపవిత్రమైనదియు, దుర్గంధము గలదియు, ఎంగిలి చేయబడినదియు, అపవిత్రమైనదియు నగు ఆహారము తమోగున సంబంధమైనది. రజోగుణసంబంధమగు ఆహారమువలన గర్వము, క్రోధము, అహంకారము, స్త్రీలయందనురాగము, అప్రియము, దంభము, మాత్సర్యమును గలుగును. తమోగుణప్రధానమగు ఆహారమువలన, అజ్ఞానము, మోహము, నిద్ర, చపత, బుద్ధిహీనత, పాపకార్యప్రేరేపణ, పరపీడన ఇత్యాదిగునములు మితముగా భుజించవలెను. ఇతరములగు ఆహారములవలన జ్ఞానము కలుగనేరదు. మరియు పై శ్లోకములో 3 వదానిని బట్టి,సత్యము, సత్యము,

జ్ఞానము, తపస్సు, మౌనము, ధృతి, ధర్మము, తితీక్ష, ఉత్సాహము, నిష్చలత్వము, ధైర్యముకలుగజేయు అహారములను అనగా రసయుతములు, నేతితోకూడినవి, ప్రియములైనవియు, ఆయువు, బలము, సత్త్వము, ఆరోగ్యము మున్నగువానిని వృద్ధిజేయునవియు నగు గోధుమ, ఆవుపాలు, శర్కర, నెయ్యి కొన్ని విదములైన పండ్లు మాత్రము మితముగా భుజింపవలెను.

ప్రానాయామ దృఢాబ్యాసైర్యుక్త్యాచ గురుదత్తయా ।
ఆసనాశనయోగేన ప్రాణస్పందో నిరుధ్యతే ॥

వసిష్ఠరామాయణం

పైవిధముగా నభ్యసించినయెడల ఇంద్రియాదులచే గలుగు దోషములనుండి నివర్తింపబడి (అజ్ఞానావరనము నుండి ముక్తుడై) స్వస్వరూపమును తెలిసికొనగలుగును.

యథా పర్వతధాతూనాం దహ్యంతే దహనాన్మలా: ।
తథేంద్రియకృతా దోషా దహ్యంతే ప్రాణనిగ్రహాత్ ॥

అని వసిష్ఠవాక్యము:- "తత:క్షీయతే ప్రకాశావరణం"- పతంజలియోగసూత్రము" "ఇంద్రియైర్బధ్యతే జీవ ఆత్మావైవచబధ్యతే"- శ్రుతి॥ తా:- ఏ ప్రకారము పర్వతములయందుండు రజతాది ధాతువులయొక్క సారాంశము అగ్నిచే దహించబడునో ఆ ప్రకారముగా ఇంద్రియాదుల దోషములను నశింపజేయును. అప్పుడు అజ్ఞానావరణము నశించి జ్ఞానము చక్కగా ప్రకాశించును. ఇంద్రియాదులచే బాధింపబడునపుడు జీవుడనియు, అట్లుకాని స్థితిపరమాత్మయునగుచున్నదది. హంసస్వరూపుడగు జీవునికి పరమాత్మకును పరస్పర సంబంధము గలదు. ఈ సంబంధము సూర్యునికి తన కిరణమునకును, మరియు అగ్నికి దాని ప్రకాశమునకును గ సంబందము వంటిదే. యోగముచే చిత్తవృత్తులు నిరోదింపబడి అజా&ఒనావరణము తొలగి హంసస్వరూపుడైన జీవుడు కామమునుండి నివృత్తుడగుటచే బ్రహ్మమగును.

శ్లో ॥ ఆత్మమంత్రస్య హంసస్య పరస్పర సమన్వయాత్ ।
యోగేన గతకామానాం భావనా బ్రహ్మచక్షతే ॥ - ఉత్తరగీత ॥

మనస్సు, చిత్తము, బుద్ధి - ఇవి వేరువేరుకావు. మనస్సనగా మననము. చిత్తమనగా చింతనము.బుద్ధియనగా నిశ్చలత. మనస్సు సంకల్పించనిదే చింతుచుటకు వీలుకాదు. చింతనచేత నిశ్చయించుట జరుగును. ఇవి మూడును వేరువేరు అయిన యెడల ఒకే సమయమునందు పైమూడు వృత్తులు జరుగవలయును గాని అట్లు జరుగుట లేదు. మనస్సు ఒకదానిని సంకల్పించిన పిదప, ఆ మనస్సే సంకల్పించిన విషయమును గురించి చింతించుచున్నది. పిదప నిశ్చయించుచున్నది. గనుక ఇవి యున్నియు ఒక మనోవృత్తులేగాని వేరువేరు కాదు.

కామసంకల్పోవిచికిత్సా శ్రద్ధా అశ్రద్ధా ధృతిరధృతి:
హ్రీర్ధీర్భి రిత్యేతత్సర్వం మనఏవ ॥ ॥ శ్రుతి ॥

(బృహదారణ్యకోపనిషత్)

తా ॥ కామము, సంకల్పము, విచారణ, శ్రద్ధ, అశ్రద్ధ, ధృతి, అధృతి, బుద్ధి, భయము - ఇవన్నియు మనస్సే. మనస్సు యొక్క చలనము లేని స్థితియే బుద్ధియని చెప్పబడును. ఏలయనగా మనస్సుకు చలనము లేనందున,బయటకు ప్రకాశించుచున్న చిత్ప్రభయొక్క ప్రకాశము నిశ్చలమై యధార్ధజ్ఞానము కలుగును. చిత్ప్రభప్రాణవాయువుచే చలించినందున మనస్సనియు, చలనము లేనందున బుద్ధియనియు చెప్పబడుచున్నది. అందువలననే చిత్తైకాగ్రతవలన జ్ఞానము కలుగునని ముక్తికోపనిషత్తునందు చెప్పబడియున్నది. శ్రుతి:- "సాహిసర్వగతాసంవిత్ ప్రాణస్పందేన చాల్యతే,చిత్తైకాగ్రస్తధా జ్ఞానం యుక్తం సముపజాయతే" అట్టి ఏకాగ్రత గల మనస్సుచేత బ్రహ్మము తెలియబడునని కఠోపనిషత్తునందు చెప్పబడియున్నది. "మనసై వేద మాప్తవ్యం."

"సుఖమాత్యంతికం యత్తద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియం"

తా ॥ బ్రహ్మమునందు ఏ సుఖముగలదో దానిని బుద్ధిచే గ్రహింపనగును గాని ఇంద్రియాదులచే గ్రహింప సాధ&యముగాదు. మరియు, భాగవతములో-శ్లో ॥ సమాధి నిర్ధూతమలస్య చేతసో నివేశితస్యాత్మని యత్సుఖంభవేత్," నశకక్యతే వర్ణయయితుం గిగాతదా స్వయం తదంత:కరణేన గృహ్యతే-శ్రుతి:- "ద్రుశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా" ఏకాగ్రత నొందిన బుద్ధిచచేత పరమాత్మను చూడగలుగును. సమాధిచే రాగద్వేషాది మాలిన్యములుపోయి పరమాత్మయందు చేర్చబడిన చిత్తమునకు ఎటువంటిసుఖము కలుగునో ఆసుఖము వాక్కుచే నిర్ణయించుటకు వీలుకానిది; నిర్మలమగు బుద్ధిచేతనే గ్రహించదగినది. గీతయందును, భాగవతమునందును బుద్ధిచే ఆత్మను గ్రహింపగలమనియయు, కఠోపనిషత్తునేందు మనస్సుచే గ్రహింపగలమనియు మాండూక్యోపనిషత్తునందు - "అంతర్ముఖోహంపశ్యామి" - అంతర్ముఖుడై మనస్సుచేత చూడబడుననియు, ఉండుచేత, ఏకాగ్రతనొందిన మనస్సే బుద్ధియనబడునని తెలియుచున్నది. ఏకాగ్రత లేనిమనస్సు బహిర్ముఖమైనందున సంసార హేతువైనది. "మన ఏవహి సంసారో తన్నాశో మోక్ష ఉచ్యతే" "మన ఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయో:!" "ఉపాయ ఏక ఏవాస్తి మనసస్స్వస్యనిగ్రహే." "సహస్రాంకుర శాఖాత్మా ఫలపల్లవశాలిన:"। అస్యసంసార వృఓస్య మనోమూల మిదంస్థిర:" (ముక్తికోపనిషత్) "రూపం నామంచజాతించ కల్పయిత్వా స్వవక్తిత:। బ్రహ్మజ్ఞ ముపివాచిత్తం సంసార యతిపూరుషం," అని శంకరవాక్యం. మనస్సు తన స్వశక్తిచేత నామరూపాది జగత్తును, పవుపక్ష్యాది జాతులను కలుగజేసి బ్రహ్మవేత్తనైనను సంసారము పెంచునట్లు చేయును. కాబట్టి సృష్ట్యాదులకు కారణం మనస్సేగాని బ్రహ్మవిష్ణువులుకారు మనస్సే విష్ణువని చెప్పబడును. 'మనోహివిష్ణు:'" గనుక మనసపైనవిష్ణువునుండి అహంకారమైన బ్రహ్మముద్భవించి లోకమును సృష్టించుచున్నది. మరియు మనస్సు చంద్రుడు - అదియే జలముగనుక చంద్రుడు, జలము అయిన విష్ణువునుండి అహంకార మగు బ్రహ్మయు, అందునుండి భూమియు నుద్భవించినవి. ఇందుచేతననే జలమునుండి భూమి యుద్భవించెనని కారణము. పాలమీగడ పాలకు పైభాగముననున్నట్లు, నీటి మీగడయైన భూమి నీటికి పైభాగమున నున్నది. కాబట్టి జగత్తునకు కారనమగు మనస్సు నశించిన

యెడల జగత్తులేదని నిశ్చయము. మనస్సేద్వైతము. మనస్సునశించిన యెడల, మనస్సున కధిష్ఠానమైన బ్రహ్మము మాత్రము మిగులును. బ్రహ్మముగా అన్యగ్రాహ్యవస్తువు లేకపోవుటవలన భ్రాంత్యాదులుండ జాలవు. గనుక ఆ దశయే మోక్షమనబడును. మరియు సృష్టివిషయమమున - ఆత్మనుండి ఆకాశము (అనగా చిదాకాశము) దానినుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలము, జలమునుండి భూమియయు, పంచతన్మాత్రలును గుణములను కలుగును- అని చెప్పబడియున్నది. శ్రుతి:- తస్మాదాత్మన ఆకాశస్సంభూత:। ఆకాశాద్వాయు: । వాయోరగ్ని: । ఆగ్నే రాప: । అద్భ్య:పృధివీ। తానిపంచ తన్మాత్రాని గుణాని భవంతి । (పైంగలోపనిషత్) చిదాకాశమునుండి మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము అను అంత:కరణ చతుష్టయము కలిగినది. ఎట్లనగా చిదాకాశమునందు సగము బాగము జ్ఞాతయును, మిగిలినసగము 4 బాగములు చేయగా ఒక భాగమునందు వాయువుచేరగా మనస్సును, అగ్నిచేరినందున బుద్ధియును, జలము చేరినందున చిత్తమును, పృధివి చేరినందున అహంకారమును ఏర్పడినవని పంచీకరణ ససూత్రమునందు చెప్పబడియున్నది.

స్మృతి:- అధాకాశస్య భూతస్య సార్ధం జ్ఞాతేతి కధ్యతే । శేషార్ధంచ చతుర్భాగాన్ కృత్వా సంమిశ్రమాచరేత్॥ పవనే మిళితాకాశం భాగం మానచఉచ్యతే। అసలే మిళితాకాశం బుద్ధిరిత్యభిధీయతే। జలేన మిళితాకాశం చిత్తమిత్యభిధీయతే । పృధివ్యాం మిళితాకాశం అహంకారమితీరితం! (విష్ణుయామళము)- జ్ఞాతయందు వాయువు చేరినందున మనస్సు కలిగినదనియు, చిదాకాశమునుండి వాయువు, దానినుండి అగ్ని, జాలాదులు కలిగినందున, వాయువు చిదాకాశమునందులయించినందున, అంత:కరణ చతుష్టయమై, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము లుండజాలవు. అంత:కరణము లేనియెడల అంత:కరణ ప్రతిబింబుడైన జీవుడుండజాలడు. అప్పుడు జ్ఞాతధ్యేయమునందులయించి ఏకమైన పరమాత్మ మాత్రము శేషించును.

ఏకాగ్రతగల మనస్సునే బుద్ధియని చెప్పుదురు. అందుచే ఆ దశయందు మనస్సుకు ఏకాగ్రత కలిగి, వాయువు స్తంభించి వాయువునుండి అగ్ని ఏర్పడును. అప్పుడు అగ్ని జ్ఞాతయందు చేరినందున బుద్ధిగా మారును. అందుచచే బాగుగా ప్రకాశించినదై బుద్ధి నిశ్చయించకలుగుచున్నది. లోకములోగూడ వాయువు స్తంభించినపుడు జీవులకు ఉష్ణాధిక్యము కలుగుట అనుభవమైయయున్నది. అపుడు చెమట (నీరు) పుట్టుచున్నది. ఏకాగ్రత మనసు గలవారికి ఉష్ణము అధికముగా నుండును. దానివలననే వారికి నిద్రగూడ బహుస్వల్పముగా నుండుటయు లోకాననుభవమైయయున్నది. అట్టి అభ్యాసము చేయయువారు వేడి కలుగజేయు పదార్థములు ఉపయోగించకూడదని చెప్పుటకకు ఇదియే కారణము.

ముఖనాసికయోర్మధ్యే ప్రాణం సంచరతే సదా ।
ఆకాశం పిబతిప్రాణం సజీవ: కేనజీవతి॥ ॥ఉత్తరగీత॥

ముఖనాసిక మధ్య ప్రాణము సంచరించును. ముఖనాసికయోర్మధ్యే అని చెప్పుట చేత దేహమధ్యంబున సదా సంచరించుచున్న ప్రాణమును యోగాభ్యాసశక్తిచే బ్రహ్మనాడి ముఖంబునగల అతిసూక్ష్మరంధ్రము తెరవబడును. అపుడు దానియుందున్న చిదాకాశము ప్రాణమును త్రాగుచున్నది. అట్టి స్థితియందు జీవునికి జీవదశ యుండజాలదు.

వేదాంతమునందు, బ్రహ్మవేత్తలైనవారిలో కొందరు, రససూత్రమును వివరించియున్నారు. రసమునుకట్టుట తెలిసినవారు యోగులగుదురని ఇందు చెప్పబడియున్నది. ఈ విషయమందలి రహస్యము తెలియక, పాదరసము కట్టినందున బంగారము చేయగలుగుననియు, అట్టివారలే యోగులనియు, ప్రజలు తప్పు అభిప్రాయము పడుచున్నారు. అది ఎట్లనగా బ్రహ్మవేత్తలదృష్టి ఎల్లపుడును అంతర్ముఖముగానే యుండును. గాని లోకవిషయములందుండజాలదు. లోక విషయములన్నియు అనిత్యములని వారు భావించియుండగా పాదరసమును కట్టుటచేత యోగీశ్వరుడగునని వారు అభిప్రాయపడుట అసంభవము. గాని రసమనగా శుక్లమని యర్ధము. దీనివలననే పాదరశము శివబీజమని చెప్పబడుచున్నది. ఆ శుక్లము శక్తియందు కట్టబడినందున ముద్దగా యగును. అట్లు శుక్లము గట్టిబడినందున శరీరమునకు ఓజస్సు కలుగును. ఈ బిందువే ఈశ్వరత్వము శుక్లము చంద్రస్థానమయిన భ్రూమధ్యమందు ఉండును. శక్తి (రజము) రవిస్థానము, అనగా సూర్యస్థానమయిన హృదయమందుండును. ఈ శక్తి వాయువుచే చలించినందున బయటకు వ్యాపించును. ఈ శక్తిని బయటకు వ్యాపించక చంద్రస్థానమందున్న శుక్లమందు చేర్చినందున బిందువు యేర్పడును. ఈ బిందువు శరీరమందున్నంతకాలము మృత్యువు ఉండజాలదు.

శ్లో ॥ "సింధూరవ్రాత సంకాశం రవిస్థాన స్థిధం రజ:।
శశిస్థాన స్థితం శుక్లం తయోరైక్యం సుదర్లభం।
బిందుబ్రహ్మరజశ్శక్తి: బిందురిందూ రజోరవి:।
ఉభయోస్సంగ మాదేవ ప్రాప్యతే పరమంపదం।
యాతి బిందుస్సదైకత్వం భవేద్దివ్యవపుస్తదా॥

(యోగచూడామణ్యుపనిషత్)

యావద్బిందు:స్థితో దేహే తావ న్మృత్యుభయంకుత:।
స్మృతి నాభిస్థానే వసేదగ్ని హృదిస్థానే దివాకర:।
భ్రూమధ్యేచ వసేచ్చంద్ర చంద్రగ్రేచవసేన్మన:॥

మరియు మనస్సేబ్రహ్మము, "మనోహిబ్రహ్మ". ఎట్లనగా :- సూర్యుని ప్రకాశము సూర్యునినుండి వేరుకానట్లు- తననుండి వేరుగాక తనప్రకాశమేయగు, బహుముఖములుగా వ్యాపించినందున మనస్సగుచున్నది.ఈ మనస్సే విష్ణువు. అనగా వ్యాపకముగలది.గనుక ప్రత్యగాత్మయగు చిత్ప్రభ చలించినందున మనసైనది. గనుక మనస్సు బ్రహ్మము నుండి వేరుగాదు అని తాత్పర్యము.

ప్రాణవాయువు నిరోధమువలన మనస్సు నిశ్చలమై, అంతర్ముఖుడై ఊర్ధ్వగతిని పరమాత్మను పొందగలదు. "అంతర్ముఖో హంపశ్యామి", కర్తృత్వ భోక్తృత్వాదులు గలిగి సుఖద:ఖములనను జీవుడనుభవించునని శాస్త్రాదులలో చెప్పబడుటచే, మనస్సే జీవుడు, మనస్సు లేని నిద్రావస్థలోను, సమాధ్యవస్థలోను, సుఖదు:ఖాలును, కర్తృత్వాదులను అనుభవింపబడుటలేదు. అందువలన సుఖదు:ఖములను, కర్తృత్వాదులను బాహ్యమనస్సు చేతనే

గలుగుచున్నవి.

"పురుషస్యకర్తృత్వభోక్తృత్వ సుఖదు:ఖాదిలక్షణం చిత్తధర్మ:" ॥ శ్రుతి ॥

మనస్సు అంతర్ముఖమగుటచే బాహ్యసంబంధమగు కామములను వానివలనగలుగు సుఖద:ఖాదులు నుండజాలవు.

"కామబంధనమేవేదం నాన్యదస్తీహబంధనం, కామబంధనముక్తోహి నేహభూయోసి జాయతే."-వ్యాసవచనం. కామమేబంధనముగాని తదితర బంధమేమియు లేదు గనుక కామవిమోచన కలిగినమీదట తిరిగి జన్మముండదు.

మరియు చిల్లుల గల కుండలోనున్న దీపముయొక్క ప్రకాశము చలించికుండకన్నములద్వారా వెలుపలికి ప్రకాశించినందున, లోపలిప్రకాశము క్షీణించినట్లు, నవద్వారములు గల ఈ దేహము మధ్యగల ప్రత్యగాత్మయొక్క ప్రకాశము (జ్ఞానము) చలించి బయటికి ప్రకాశించుచున్నది. అందువలన, అనగా ; బహిర్ముఖుడగుటచేత, తనలోనున్న పరమాత్మ స్వయముగా నిర్మలుడైనను, తెలియబడక యుండును.

శ్లో ॥ "నవఛిద్రాన్వితా దేహా(స్రవంతి గళికాఇవ,

నైవబ్రహ్మనశుద్ధ: స్యాత్పుమాన్ బ్రహ్మనవిదంతి ॥

(జీవన్ముక్త ప్రకాశిక).

జ్ఞానము స్వయంప్రకాశమైను, ఉపాధులవల్ల చక్కగా ప్రకాశించునట్లు కనబడుటలేదు. కాబట్టి ఉపాధినివృత్తి యైనయెడల జ్ఞానము బాగుగా ప్రకాశించును. అప్డు పరమాత్మ దర్శనమగును. ఎట్లనగా సూర్యుడు స్వయముగా ప్రకాశించినను మేఘములవల్ల ప్రతిబంధముగలిగి ప్రకాశము చక్కగా లేకపోవుచున్నది. అప్పుడు మనము సూర్యుని చూడలేకపోవుచున్నాము. దీపము మంచికాంతిగలదైనను గాలిచే చలించి వ్యాపించినప్పుడు, చీకటిలోని వస్తువులను మనము చూడలేము. కాని ఆయుపాధియగు గాలిని నిరోధించినయెడల ప్రకాశమునకు నిశ్చలత గలిగి చీకటిలోని వస్తువులు సరిగాగ్రాహ్యములగుచున్నవి. స్వయంప్రకాశమైన జ్ఞానము ప్రానవాయువను ఉపాధిచే చలించి వ్యాపించినందున బహిర్ముఖమై, తన యధార్థ స్వరూపమును తెలుసుకొనలేకపోవుచున్నది. కాని ఆ యుపాధిని నిరోధించినందున, ప్రకాశస్వరూపమగు జ్ఞానము బాగుగా ప్రకాశించినయయెడల అజ్ఞానము నశించి ఆత్మసాక్షాత్కారము కలుగునని చెప్పుటకు కారణమైనది. దేనిచేగలిగిన యుపాధి దానిచేతనే నివృత్తమగును గాని తదిరముచే నివృత్తి కాదని లోకములో దృష్టాంతము. ఎట్లనగా -

వాయునాజయతే మేఘ: పునస్తే నైవజాయతే

మనసాకల్ప్యతే బంధో మోక్షస్తేనైవ కల్ప్యతే ॥ - ॥ శ్రుతి ॥

గాలిచే గలిగిన మేఘము గాలిచేతనే పోగొట్టబడును. కాబట్టి మనసుచే కలిగిన బంధము మనస్సుచేతనే పోగొట్టబడును. అనగా బాహ్యమనస్సుచేచ కలిగిన బంధము బాహ్య మనోనిరోధముచే నుండజాలదు.

"చిత్త మేనసింహారో తత్ప్రయత్నేన శోధయేత్ ।

యచ్చిత్తస్తన్మయోభవతి గుహ్యమేతత్సనాతనం" ॥ ॥ శ్రుతి ॥

తా ॥ మనస్సు యొక్క సంబంధముచే ప్రాప్తించిన సంసారము చిత్తైకాగ్రతచేతనే నివర్తించును. చిత్తము దేనిని చింతించునో అది రూపముగా మారును. అంతేగాక, ఏకారణమము చేత కలిగిన రోగము ఆకారణమును తెలియక చికిత్సచేసినయెడల ఎట్లు నివృత్తికాదో అట్లే మనస్సుచే కలిగిన సంసారము మనోనిరోధముచేతనే నివర్తింపబడును, గాని మంత్రజపముల వల్లను, ప్రతిమాదులయందు ఈశ్వర భావనవల్లను, తీర్థయాత్రల వల్లనను, హఠయోగాది శరీరవ్యాయామాదులవల్లను, యజ్ఞయాగాదుల వల్లనుగాని, బంధనివృత్తి, యెన్నడును కానేరదు. ఏలయనగానవి వాసనలుగా పరిణమించి కర్మలను చేయించుననే యుండును. బాహ్యవ్యాపారనివృత్తికానిదే మనస్సుకు అంతర్ముఖత్వ మేర్పడదు.

" యధానిరింధనోవహ్ని: స్వయోనా ముపశామ్యతి

తథావృత్తిక్షయాచ్చిత్తం స్వయోనా ముపశామమ్యతి ॥"

(మైత్రేయ్యుపనిషత్)

తా ॥ అగ్నిలో పుల్లలు వేయని యెడల అగ్ని స్వయముగా చల్లారి యుండుటనటులనే వృత్తి క్షయించినందున మనస్సు శమించును. కాబట్టి మనోవృత్తులకు కారణము వాసనలును, వాసనలకు కారణము మనోసంకల్పములను అయియున్నవి. ఇందుచే చిత్తవృత్తి నిరోధముకొరకు ప్రాణాయామము అవశ్యముగా ఆచరించవలయును.

మనస్సుచే కల్పింపబడిన వ్యాపారములన్నియు అసత్యమైనందున, అసత్యమగు కర్మలచే సత్యమైన బ్రహ్మమును పొందజాలము. ఎట్లనగా చీకటిచే చీకటిని పోగొట్టలేము. " కధమసత స్సజ్జాయేత&" అసత్యమగు ప్రాపంచిక వ్యాపారము నుండి సత్యమగు జ్ఞానముకలుగనేరదు. మరియు వ్యవమారముచే కలిగిన యుపాధి వ్యవహారముచే నిరోధిఇంపబడును. తదుపరి శాశ్వతమగు జ్ఞానము ప్రకాశించును. తనప్రకాశమగు జ్ఞానము చేతనే తనను తెలిసికొనుట జరుగును.

"అజేనాజంప్రబుధ్యతే." (మూండూక్యోపనిషత్)

బ్రహ్మముపుట్టుకలేనిదిగనుక అజము. అందుచే తనస్వరూపమై ప్రకాశమగు జ్ఞానముగూడ పుట్టలేనిదిగనుక అజముకాబట్టి అజమగుజ్ఞానముచే అజమగు బ్రహ్మముబోధపడును-సదాతానే బ్రహ్మమని భావించుటచే మమోక్షముకలుగునని కొందరు పండితులు చెప్పుదురు. దీనికి ఉదాహరణముగా, పురుగు తుమ్మెదగా మారుటను చెప్పుదురుకాని అందలి రహస్యము వారికి సరిగా తెలియక అట్లు చెప్పిరి. అనుభవజ్ఞానము లేనిదే శాస్త్రము లెన్నిపఠించినను శాస్త్రార్థము సరిగ తెలియదు.

శ్లో. స్వరూపాను సంధానవ్యతిరిక్తై: అన్యశాస్త్రాభ్యాసై ॥

ఉష్ట్రకుంకుమ భారవత్ వ్యర్థ: ॥ (సన్యాసకోపనిషత్)

మరియు,

అధీత్య చతుర్వేదాన్ ధర్మశాస్త్రాణ్యనేకశ: ॥
బ్రహ్మతత్వం నజనాతిదర్వీపాకరసం యధా ॥ (ఉత్తరగీత).

శ్లో. యధాఖరశ్చందనభారవామీ । భారస్సవేత్తా నతుచందనస్య ।
తధైవశాస్త్రాణి బహున్యధీత్య । సారం నజనాన్ ఖరవ ద్వహేత్స: ॥

(ఉత్తరగీత)

తనస్వరూపమును అనుసంధానము చేయనిదే ఇతరమైన శాస్త్రాధ్యయనము చేసినవాడు, కుంకుమపువ్వును మోసియు దాని సుగంధమును తెలియని ఒంటె వంటివాడు. వేదశాస్త్రములన్నిటిని చదివినను అట్టివానికి, పాయసములో తిరుగు గరిటెకు దాని రుచి ఎట్లు తెలియదో,బ్రహ్మజ్ఞానమును తెలియదు. చందనమును మోయుగాడిదకు చంధనభారమే తెలియునుగాని చంధనగంధము తెలియనట్లు వానికి శాస్త్రార్ధసారము తెలియదు. అనుభవము చేతనే తెలియనగును. తుమ్మెద పురుగును తెచ్చి తన గూటిలో నుంచి దానిని కప్పి, చుట్టును ఝుంకారము చేయుచు తిరుగుచుండును. ఆ గూటిలోని పురుగుఝుంకారపుధ్వనిని విని తుమ్మెదయందలి భయముచే సదా తుమ్మెదనే ధ్యానించుచు ఆ పురుగు తుమ్మెదగామారును అని చెప్పుదురు. అయితే యిది ప్రకృతిస్వభావమయి యుండవచ్చును. కొన్ని పక్షులు స్పర్శమాత్రముచే గ్రుడ్లను పెట్టుట, పిల్లలను కనుట జరుగుచున్నది. అది యెట్లున్నను ఆపురుగు తుమ్మెదను చూచినందునను, దాని రూపమును సదా భావించినందునను, ఆరూపమును పొందగలిగినది.కాని బ్రహ&మము నామరూపాదికము లేనిది యగుటచే కంటితో చూచుటకుగాని మనస్సుచే సంకల్పించుటకుగాని వీలులేనిది. బ్రహ్మము అవాఙ్మానసగోచరమని శ్రుతిచెప్పుచున్నది. బాహ్యదృష్టికి గోచరించదు. బాహ్య మనస్సుచే సంకల్పించబడదు. శ్రుతి :- "నమనసానమనుతే" మరియు ఏది మనస్సుచే సంకల్పించబడునో అది మనస్సులేని స్థితియందు ఉండజాలదు. అటులనే మనస్సుచే కల్పితమైన యావత్ప్రపంచమును నవించునదేయని శ్రుతి చెప్పచున్నది.

మరియు పదార్ధజ్ఞానముచేత పదార్ధమును చూడజాలము. అందువల్ల అనుభవజ్ఞానము కలుగదు. అనుభవజ్ఞానములేని యెడల సందేహనివృత్తికాదు.ఎట్లనగా పటికబెల్లమును చూడకయే, అది తియ్యగా నుండును, తెల్లగా నుండును అని సదా చింతించినను దాని తెల్లదనముగాని, తీపిగాని మనమనుభవించుట తటస్థించదుగదా ! మనము చూడని పదార్ధమును చూచినప్పుడే దాని యధార్ధజ్ఞానము కలుగునను. త్రాడు చూచి పాముగాబావించువానికి త్రాడు అనెడి యధార్ధజ్ఞానము కలుగువరకు దానిని పాముగానే భావించుట లోకములో అనుభవముగా నున్నది. ఆ వస్తువు త్రాడుఅని, నిజస్థితి తెలిసిన పిమ్మట, త్రాటియందున్న పాముభావన నశించును. అనగా విపరీతజా&ఒనము నవించును. కాబట్టి కొద్దిచీకటిలొ త్రాటియందున్న పాముభావన నశించవలెనన్న తగినదీపము అవసరమైయున్నది. దీపము లేనంతవరకు ఆ విపరీతభావన నశించదు. అనగా ప్రకాశించక విపరీతజ్ఞానము కలిగినది. ఈ విపరీతజా&ఒనము నశించవలెనంటే ఉపాధినివృత్తి కలుగవలెను. మనమేదైనవిషయమును గురించి సందేహము గలిగి యయున్నప్పుడు, కొంతసేపు విచారణచేయగా మనస్సు నిశ్చలతను పొందుట చేతననే ఆ సందేహము తీరియధార్ధము గోచరమగుచున్నది. మనస్సు ఆ విధముగా ఆ క్షణమాత్రమైనను నిలబడక పోయినచో నిజవస్తువు గోచరమొ కాదు. అనగా తత్కాలమునందు మనస్సు బాహ్యమునుండి మరలి నిశ్చలతను పొందుటయే యధార్ధ విషయజ్ఞానమునమునకు కారణము. దేహాదులయందు (పరమాత్మకాని) కలిగిన ఆత్మభవించవలెను. ఎట్లనగా త్రాటియందలి పాము భావన నశించవలెనంటే, ప్రకాశము యొక్క సహాయమున త్రాడును సరిగా చూచి యధార్ధమును తెలిసికొనవలెనుగదా! ందువలననే శ్రుతిస్మృతులలో,

"జ్ఞానేనతు త దజ్ఞానం యేషాం నాశితుమాత్మన:,
తేషామాదిత్యవత్ జ్ఞానం ప్రకాశయతి". ॥ గీత ॥
"అజేనాజం విబుధ్యతే,"- మాండూక్యోపనిషత్
జ్ఞానేనతుకైవల్యం, అంతర్ముఖో హంపశ్యామిరుః;
మనసై వేద మాప్తవ్యం కఠోపనిషత్
"నాయమాత్మాప్రవచనేన లభ్యో నమేధయా నబహుధాశ్రుతేన"

ఈ విధముగా జా&ఒనముచేత అజ్ఞానము నశించునని చెప్పబడి యున్నది. కాని జ్ఞానమనగా శాస్త్రజ్ఞానము, పదార్ధజ్ఞానము కానేరదు. ఏప్రకాశముచేత వస్తువుల యధార్ధ్యము తెలియబడునో అదియే జా&ఒనమనిచెప్పబడును. ఏలయనగా ప్రకావము వలననేగదా రజ్జుసర్ప భ్రాంతి నివారనయైనది. మరియయు ఏప్రకాశముచచేత లోకములోని పదార్ధములన్నియు తెలలియబడు చున్నవో, ఆ ప్రకాశము బయటకు వ్యాపించక లోపలనే ప్రకాశించినయయెడల, ఆత్మదర్శనము కలుగును. అందువల్లనే బాహ్యప్రవృత్తులైన వేదపారాయణ, పురాణశ్రవణము, మేధాశక్తి ఇత్యాధులచే పరమాత్మ లభ్యముకాదు. మరియు " న మనసా న మనుతే " అనియు"మనసై లేదా మాప్తవ్యం " అనియు శ్రుతిలోనే చెప్పబడియున్నది. అనగా బాహ్యమునుండి మరలింపబడి నిశ్చలతను పొందిన మనస్సుచేతనే పరమాత్మ తెలియనగునుగాని, బాహ్యమునుండి బలాత్కారముగా మనస్సును నిరోధించినంత మాత్రముచే తెలియబడజాలదు అని తాత్పర్యము.హఠయోగాది బలాత్కారములైన సాధనలచేత గూడ ఆత్మ దర్శింపబడదు.

"విమూఢా:కర్తు ముద్యుక్తా యే హటా చ్చేతసోజయం
తే నిబధ్నంతి నాగేంద్ర మున్మంత్తం బిసతంతుభి:" - ముక్తికోపనిషత్

ఇందులకు కారణమేమనగా అట్టి బలాత్కారనిరోధముచేత హంసస్వరూపుడగు ప్రత్యగాత్మకు ఊర్ధ్వగతిగలుగదు, కనుక తురీయుని దర్శింపజాలదు.మరియు పల్లమునకు ప్రవహించు నీరు పల్లమునకు ప్రవహించకుండగా చచేయవలెనన్న దిట్టమైన ఆనకట్టకట్టి, మార్గము ఏర్పరచినయెడల ఆప్రవాహము వెనుకకు మరలి తన యుత్పత్తిస్థానమును చేరగలుగుచున్నది.సహస్రారమునుండి,అధోముఖముగా,భూస్థానమగు నాభిస్థానమునకు ప్రవహించు జ్ఞానప్రవాహమును,శక్తిని ఊర్ధ్వముఖముగా మరలించి తిరోగమింప జేయవలెను.అప్పుడే దేహాభిమానాధులు నశించును.లోకవ్యవహారమును నశించును.

అయనే దక్షిణే ప్రాప్తే ప్రపంచాభిముఖం గత: ॥
అహంకరాధిమానేన జీవస్యాది సదాశివ:
ఉత్తరాభిముఖోభూత్వాస్థానాత్ స్థానాంతరంక్రమాత్
ముర్ధ్న్యాదా యాత్మన: ప్రాణాన్ యోగాభ్యాస స్థితశ్చరన్ ॥ ॥ శ్రుతి ॥

అని త్రిశిఖబ్రహ్మణోపనిషత్.

అందుచే గాయత్రీమంబత్రమునందు, దేవీ యని స్త్రీలింగముపయోగించుచు, ఓంభూ: అని యారంభించి ఓంసత్యం అని ఆఖరున చెప్పబడియున్నది. ఏలయనగా భూస్థానమగు నాభిస్థానమునుండి, మూర్థ్నిస్థానమైన సత్యలోకమునకు, ఓంకారస్వరూపమునను జ్ఞానస్వరూపమును అయిన శక్తిని క్రమముగా ప్రవేశింపజేయవలెనని తాత్పర్యము. జపముచేయుకాలమున, ఊర్ధ్వముఖముగా వెళ్లుశక్తి నాసికద్వారా బైటకు వ్యాపించునని యుద్దేశించి దానిని నిరోధించుటకై ముక్కుకొనను పట్టుకొనుటకు కారణము. ఈ విధముగా జపము చేయువారు (అభ్యాసముచేయయువారు) కర్మాదులకు అధికారులు.మరియు ఆకర్మబంధములైన పుణ్యపాపములు వారికి అంటవనియు, అట్టివారలే దానములను ప్రతిగ్రహించుటకు అధికారులు అనియు చెప్పుటకు కారణమైనది. అట్టివారు, దానముచేయువారి పాపములను నశింపజేయగల సమర్థులనియయును శాస్త్రములయందు చెప్పబడియున్నది. గనుక జపయంత్రియందే యింతటి ఫలము ఉండగా అజపగాయత్రి (ప్రాణాయామము) యందు దీనికంటే శ్రేష్ఠమైన ఫలముండుటచేతనే భగవద్గీతలో ప్రతి అధ్యాయమందును యోగిని 9ప్రాణాయామాభ్యాసకుని) కర్మఫలమంటదని చెప్పబడియున్నది.

కర్మ :-

కర్మచేత చిత్తశుద్ధిగలిగి, జ్ఞానముచే మోక్షము సిద్ధించునని శాస్త్రములయందు చెప్పబడియున్నది. గాని కర్మ యిట్టిదని తెలియక, నిత్యనైమిత్తిక యాగ వ్రత తపోదానాదులు, ఇష్టాపూర్తములు మొదలైనవి కర్మలనియు, వీనిని నిష్కామముగా చేసినయెడల చిత్తశుద్ధిగలిగి తద్వారా మమోక్షముసిద్ధించుననియు కొందరు పండితులనువారు అభిమానించుచున్నారు.అట్టివారు శాస్త్రమును చదివినను, శాస్త్రార్థమును తెలియనివారే యగుచున్నారు. కర్మయనగా చేయబడునది యని చెప్పుదురు. గనుక వృత్తులు, ఇంద్రియ వ్యాపారములే కర్మమైనయెడల, సమాధియందును, నిద్రయందును వృత్తులులేవుగదా !మరియు పక్షవాతమునందును, కొన్ని అవసరములకు సంబంధించిన వృత్తులులేవుగదా.ఇందుకు కారణము : ఆయా ఇంద్రియములతో శక్తి సంబంధించకపోవుటయే. ఈ శక్తి ఇంద్రియాదులతో చేరినందుననే అవి తమ తమ వ్యాపారములు చేయగలుగుచున్నవి. ఆయావిషయములను చక్కగా తెలిసికొనుచున్నవి. ఆ శక్తియే విజ్ఞానస్వరూపమైన ఆత్మయొక్క చలనము గనుక ఆ శక్తియే కర్మయని ఎరుగవలెను.

"యేన రూపం రసం గంధం శబ్దాన్ స్పర్శాంశ్చ మైధునాన్ ।
ఏతేనైవవిజానాతి కిమత్ర పరిశిష్యతే ॥ కఠోపనిషత్.

విజ్ఞానస్వభావముగల యీ ఆత్మఅనుసాధనముచేతనే ప్రాణిసముదాయము శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములున్నూ, మైధునమును అనగా సంభోగాది విషయములను, చక్కగా తెలిసికొనుచున్నది. అదియే బ్రహ్మమైయున్నది. ఎట్లనగా- ఈ విజ్ఞానము ప్రాణవాయుచలనముచే చలించినందున ఇంద్రియాదులతో సంబంధము కలిగి, ఆయింద్రియముల ద్వారా విషయాదులను తెలుసుకొనుచున్నది. ఏలయనగా మనసస్సు నిశ్చలముగా నున్నందున ఇంద్రియాదులద్వారా విషయములను గ్రహించుట లేదు. ఆదశయందు ఇంద్రియవ్యాపారముజరుగుట లేదు. కారణమేమన విజ్ఞానస్వరూపుడైన హంసకు చలనము లేదు. గనుక ప్రజ్ఞానమైన ప్రత్యగాత్మ బ్రహ్మమమునుండి వేరుకాదు. అందుచచేతనే'ప్రజ్ఞానంబ్రహ్మ'యని చెప్పబడుచున్నది. ఈ ప్రజ్ఞానమొక చలనశక్తి. ఈ శక్తిచేతనే యింద్రియాదులకు బలము ఏర్పడి వాని వాని వృత్తులు చేయగలుగుచున్నవి. అందువలనే శక్తి శివునికంటె వేరుకాదనియయు, శివుని అర్ధనారీశ్వరుడనియు చెప్పుచున్నది. కాబట్టి ప్రకాశము, జ్ఞానము,ఆనందమునైన ప్రజ్ఞానచలనమేశక్తియై, మనస్సై (విష్ణువై), ఇంద్రియాదులతో సంబంధించినందున వృత్తులు జరుగుచున్నవి. గనుక ఆ మనశ్చలనమే కర్మ. దీనింగూర్చి శ్రుతియందు :- '8బంధనం మనసో నిత&యం, కర్మయోగస్సఉచ్యతే" అట్టి మనశ్చలనమైన కర్మను బంధించుట యనగా చలనము లేకుండా చేయుట. అదియే కర్మయోగము. ఈ విషయము త్రిశిఖబాహ్మణోపనిషత్తునందు చెప్పబడియున్నది. గీతలో :- "కింకర్మ కిమకర్మేతి కపయోప్యత్ర మోహితా:" కర్మ యిట్టిది. అకర్మయిట్టిది. అనువిషయమున పండితులు సైతము భ్రమించుచునా్రు. పైన ఉదహరించిన నిత్యనైమిత్తికాదులు; ఇష్టాపూర్తాదులైకర్మయైన, వాని ఆచరణవిధనము వేదమునందు చక్కగా వివరింపబడియుండగా ఈ విషయమున పండితులు గూడ భ్రమించుచున్నారనిన శ్రీకృష్ణభగవానుని వాక్యమునకు అర్థము లేకపోవును.గాని కర్మ విషయమున పండితులు గూడ మోహపడుచున్నారని చెప్పుటచేత, కర్మనుగూర్చి యిటువంటి రహస్యమున్నదని వ్యక్తమగుచున్నది. మరియు యజ్ఞయాగవ్రతాదికర్మలు కర్మకాదనియు, దానివలన బంధము కలుగుననియు శ్రుతియందును, గీతయందును చెప్పబడియున్నది.

శ్రుతి. "కర్తృత్వాద్యహంకారయా,జన్మాదికారణం నిత్యనైమిత్తి
యాగవ్రత తపోదానాదిషు ఫలాభిసంధానం యత్ త దకర్మ"
"దేవమనుష్యా ద్యుపాసనా కామసంకల్పి బంధ: ।
వర్ణాశ్రమ ధర్మకర్మసంకల్పోబంధ: ॥ (నిరాలంబోపనిషత్)
"యజ్ఞవ్రతా తపోదాన విధివిధాన జ్ఞానసంకల్పోబంధ:"

కాబట్టి పైన ఉదహరింపబడినకర్మలన్నియు ఫలముతో గూడుకొని జనన మరణాదులకు హేతువులగుటవలన కర్మకాదని శ్రుతిసారాంశము."ఇష్టాపూర్తం మన్యమానా వరిష్ఠం నాన్యశ్రేయో వేదయంతే ప్రమూఢా:, నాకస్యపృష్ఠే సుకృతేనుభూత్వా, ఇమంలోకం హీనతరంవా విశంతి" అవిద్యాయాం బహుధావర్తమానా: వయంకృతార్థా ఇత్యభిమన్యంతిబాలా:" యాకర్మిణోన ప్రవేదయంతి రాగాత్తేనాతుర:క్షీణలోకాచ్చ్యవంతే (ముండకోపనిషత్)

యాగాదిశ్రౌతకర్మలును,వాపీకూపతటాక నిర్మాణాదిస్మార్తకర్మలును, ముఖ్యముగా పురుషార్థములుగా తలంచి మూఢజనులు, ఆచరించుచున్నారు.మోక్షమను పరమపురుషార్థ మున్నదనియు దానికి సాధనమగు ఆత్మతత్వజ్ఞానమొకటి యున్నదని తలంపక యుందురు.అట్టివారు

సుకృతకర్మసాధ్యమగు స్వర్గలోకమందు ఆయాభోగములననుభవించినపిదప మనుజన్మమైనను పొందవచ్చున.అజ్ఞానముచేత యజ్ఞాది కర్మలయందనేక ప్రకారములుగా ప్రవర్తించి మేము కృతార్ధులమైతిమని అవివేకులుతలంతురు. ఏకారణముచేత కర్మఫలములగుస్వర్గాదులందలి రాగముచే కర్మనిష్టులైపరమతత్త్వార్ధమము నెరుంగజాలరో, అందుచేతనే యాగాది కర్మలచేత సంపాదింపబడిన స్వర్గాదిఫలభోగము నశింపగానే కడుదు:ఖా&రకాంత చిత్తులై స్వర్గలోకమునుండి తిరిగి యీ లోకమునందు ప్రవేశింతురు.

"త్రైవిద్యామాంసోమపా:పూతపాపా
యజ్ఞైరిష్ట్వాస్వర్గతింప్రార్థయంతే ।
తేపుణ్యమాసాద్యసు రేంద్రలోక మశ్నంతి
దివ్యాన్ దివి దేవభోగాన్ ॥ ॥ గీత ॥
తేతంభుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణేపుణ్యేమర్త్యలోకంవిశంతి
ఏవంత్రయీధర్మమనుప్రసన్నా
గతాగతం కామకామాలభంతే" ॥ ॥ గీత ॥

ఎవరు ఋగ్యజు స్సామవేదములందు నిష్ఠగల వారలై కేవలము ఇంద్రాదులగూర్చి యజ్ఞయాగములు చేసి, తచ్ఛేషంబగు సోమపానముచేసి పాపములను నశింపజేసికొని స్వర్గప్రాప్తిని కోరుచున్నారో, అట్టివారు పావనమగు ఇంద్రలోకమును జెంది దేవతాసుఖముల ననుభవించుచున్నారు. వారు ఆయాభోగములననుభవించి వారి వారి పున్యకర్మలఫలము నశించినపిదప మరల మర్త్యలోకమునందు పుట్టుచున్నారు.ఈ విధముగా కామ్యకర్మలనాచరించువారు మర్త్యలోకమునకు బోవుచు తిరిగి వచ్చుచున్నారు.

"యామిమాంపుష్పితాంవాచం ప్రవదన్త్యవిపశ్చిత: ।
వేదవాదరతా: పార్ధ నాన్యదస్తీతి వాదిన: ॥
కామాత్మానస్స్వర్గపరా జన్మకర్మఫలప్రదాం ।
క్రియావిశేషబహూలాం భోగైశ్వర్య గతింప్రతి ॥
భోగైశ్వర్య ప్రసక్తానాం తయాపహృత చేతసామ్
వ్యవసాయాత్మికా బుద్ధి: సమాధౌన విధీయతే ॥' ॥ గీత ॥

ఓయర్జునా !వేదములయందలి ఫలశ్రుతిభాగములైన అర్ధవాదముల యందు ప్రీతిగలవారును, స్వర్గఫలముకంటెవేరైనదిలేదని వాదించువారును,ఈషణత్రయముచే నిండినమనస్సుగలవారును అగుపండితులు స్వర్గఫలానుభవానంతరము, తిరిగి జన్మమును, కర్మమును, కర్మఫలమును, ఇచ్చునట్టియు, సుఖప్రభుత్వముల గూర్చి అనేకకర్మభేదములు గలదియు పుస్పమేఫలముగా కలిగి ఫలప్రదముకాని బంతిచెట్టు మొదలగువానివలె, పైకి శృంగారముగా నుండి స్వర్గాదులనెడు అల్ప సుఖముల నిచ్చునదియు అగు కర్మఫల ప్రతిపాదక వాక్యములచేత అపహరింపబడిన చిత్తముగలవారై సుఖప్రభుత్వములయందాసక్తి గలవారలై, సమాధియందు (అనగా జీవాత్మ పరమాత్మల సమతయందు) మనస్సుకు నిశ్చలములేని వారగుచున్నారు. "సమాధిస్సమతావస్థాజీవాత్మపరమాత్మనో:" జీవాత్మపరమాత్మలసమతయే సమాధి శబ్దార్ధము.

వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునందన,
బహుశాఖాహ్యసంతాశ్చ బుద్ధయోవ్యవసాయినామ్ ॥ ॥ గీత ॥

వ్యవసాయ్మాకాబుద్ధి యనగా ఏకాగ్రచిత్తవృత్తి. అట్టి చిత్తవృత్తికి చేయదగిన కర్మలనేకములుండజాలవు. ఏలయనగా పరమాత్మ ఒకటియేగలది; పరమాత్మయందున్న మనస్సుకు నానాతత్వభావన యుండదు. చిత్తవృత్తి నిరోధము లేనివారి మనస్సులనేక చింతలతో గూడియుండును.కర్మలనేకములు గనుక, లనేక కర్మలయందు ప్రవర్తించు మనస్సుగలవారికి సమాధిసిద్ధింపదు.సమాధిసిద్ధించనివారికి అజ్ఞానమునశించదు. మోక్షము కలుగనేరదు.

త్రైగుణ్యవిషయావేదా నిస్త్రైగుణ్యోభవార్జునా ।
నిర్ద్వంద్వోనిత్యసత్యస్థో నిర్యోగోఏమ ఆత్మవాన్ ॥ ॥ గీత ॥

వేదమములయందు విధింపబడిన కర్మలన్నియు సంసారమును వర్ధింపజేయునవే.అందుచే నీవు మోక్షమును కోరువాడవై యోగబుద్ధితో గూడినవాడవై త్రిగుణాతీతుడవుకమ్ము.రుచి గల శ్రుతివాక్యములనుండియు,రాగద్వేషాదులను వృద్ధిచేయుకర్మలనుండియు, తత్ఫలముల నుండియు నివృత్తుడవు కమ్ము. నిర్ద్వంద్వ=రాగద్వేషాది దోషములను పుట్టించునట్టి ఇష్టానిష్టపదార్ధములు ద్వంద్వశబ్దముచే చెప్పబడును. గనుక వానియందు సమబుద్ధిగలవాడవై,నివృత్తి భిన్నమగుమార్గమునుండి నివృత్తుడవై నిత&యము నిర్మలమగు ఆత్మయందే మనస్సుంచినవాడై యోగక్షేమములయందు కోరిక లేనివాడవు కమ్ము.యోగక్షేమములు కోరుటచే రాగద్వేషములుద్భవించును.

నిష్కామముగా కర్మలాచరించినందున మనశ్శుద్ధికలుగుననియు,వేదవిహితకర్మలను నిష్కామముగా నాచరింపవలెననియు గీతాభిప్రాయమని కొందరి మతము.కాని అదికేవలము అయుక్తము-అశాస్త్రీయము.ఏలయనగా దేహాభిమానము కలవారలు,చేయుకర్మలన్నియు,కర్తృత్వాద్యహంకారముతోను, రాగద్వేషాదులతోను గూడియుండును.

యస్యనాహంకృతో భావో బుద్ధిర్యస్యనలిప్యతే ।
హత్వాపి స ఇమాన్ లోకాన్ నహంతి ననిబధ్యతే ॥
యుక్త:కర్మఫలం త్యాక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్ ॥
అయుక్త: కామకారేణ ఫలేసక్తోనిబధ్యతే ॥ ॥ గీత ॥

ఏపురుషునికి కర్తృత్వాద్యహంకారములేదో, ఎవని బుద్ధి విలిప్తము కాదో వాడు యీలోకములన్నిటిని జంపినవాడయ్యును, చంపినవాడుకాదు. యుక్త:, అనగా యోగి. యోగముచే యింద్రియముల నిరోధించినవాడు అని యర్థము. అట్టియుక్తుడు కర్మఫలమును విడచి నిష్ఠయందు బుట్టిన శాంతిని బొందుచున్నాడు.గాని అయయుక్త: అనగా అజితేంద్రియుడు (అసమాహితచిత్తుడు) కామప్రేరేపణచేత కర్మఫలమునందు ఆసక్తుడై కట్టబడుచున్నాడు.ఏలయనగా ఇంద్రియములు స్వాధీనములో లేనివానికి, ఇంద్రియముల కిష్టమైన వస్తువులను జూడగనే వానియందు కోరికలు తప్పక కలిగితీరును. ఏలయనగా విషయయేంద్రియమము నిగ్రహము కానివానికి స్త్రీని జూడగానే విషయమునందనురాగమము కలిగి తీరును. అందుచే అట్టివారు చేయు సంభోగాదికర్మలు రాగముతో గూడియుండును. గనుక ఇంద్రియనిగ్రహమము లేనివారు నిష్కామముగా కర్మనాచరించలేరు.మరియునుశ్రుతియందు, ''పయధాకామో భవతి తత్క్రతుర్భవతి,యత్క్రతుర్భవతితత్కర్మకురతేతదభిసంపద్యతే''అని బృహదారణ్యకోపనిషత్ - పురుష దేవస్తువును కోరునో అందుకు తగిన సంకల్పము చేయును. ఎట్టి సంకల్పమును చచేయునో అటువంటి కర్మలు చచేయును.ఎట్టికర్మచేయునో అట్టి ఫలమును పొందును. మరియు - బృహదారణ&యం :-యద్యద్ధికురతేకర్మతత్తత్కామస్యచేష్టితమ్ - ఏయేకర్మలు చచేయునో అవియన్నియయు కామముతో కూడుకొన్నవియయే. పైప్రమాణమములను బట్టిచూడగా, దేహాభిమానులు, ఇంద్రియములు స్వాధీనము లేనివారు, ఏయేకర్మలనాచరించినను, ఫలమునను భవింపక తప్పదు. యోగములేనని ఆత్మ జ్ఞానము గలవారికి కర్మలన్నియు బంధహేతువులే యగును. కాబట్టి యజ్ఞయాగాది శ్రౌత, స్మార్త కర్మలన్నియు, బంధ హేతువులేగాని, మోక్షహేతువులు కానేరవు. ఈవిధముగా శ్రుతిస్మృతులలోనుండగా, పైకర్మలు మోక్షహేతువగునని శ్రీకృష్ణుని యభిప్రాయమని యెన్నడును తలంచుటకు వీలులేదు.''కర్మణ్యకర్మయ:పశ్యేదకర్మణిచకర్మయ:।సబుద్ధిమాన్మనుష్యేషు సయుక్త: కృత్స్న కర్మకృత్॥'' రాగద్వేషాదులతో కూడుకొని కామముచే ప్రేరేపింపబడి ఇంద్రియవ్యాపార మాత్రమైనదియు నగు కర్మయందు, రాగద్వేషాదులకు అతీతమై,అవ్యాపారుడై,నిష్కాముడైనబ్రహ్మమునుజూచుట కేవలము అసాధ్యమైయయుండగా యజ్ఞయాగాది కర్మలయందు అకర్మను జూడవలెననుట శ్రీకృష్ణభగవానుని యభిప్రాయ మెన్నడును కాజాలదు. ఏలయనగా అసత్యప్రపంచముతో కూడుకొనిన కర్మలయందు సత్యమైన బ్రహ్మమును జూచుట అసంభవము. అందుచేత భగవానుని యభిప్రాయము వేరుగా నుండవలెను. మరియు కర్మలనేక విధములు. అనేకకర్మలయందు ప్రవర్తించు మనస్సు బాహ్యమందు వ్యాప్తమై నానావిధములుగా చలించి యుండగా చిత్తమున కేకాగ్రత గలుగదని గీతలోనే 2వ అధ్యాయమందు 44వ శ్లోకములో చెప్పబడియున్నది. మరియు -

శ్రుతి:- ''కర్మణావర్తతే కర్మతత్త్యగాచ్ఛాంతి మాప్నుయాత్ ।
అయనే దక్షిణేప్రాప్తే ప్రపంచాభిముఖం గత: ।
అహంకారాభిమానేన జీవస్యాద్ధి సదాశివ: ।''

త్రిశిఖ బ్రహ్మణోపనిషత్

కర్మాచరణచేత కర్మయందు ప్రవృత్తి కలుగును. కర్మత్యజించినందున శాంతికల్గును. శక్తియై జ్ఞానమైన హంస, ఈ శరీరమందలి అధోభాగమువైపు గమించినందున,ప్రపంచమునందు అభిముఖుడై అహంకారాద్యభిమానములు గలిగి,సదాశివుడు జీవత్వమును పొందును. దీనినిబట్టి కర్మలచే నైష్కర్మ్యసిద్ధి ఎన్నడను కలుగదని తెలియుచున్నది. మరియును, ''నకర్మణా మనారంభాన్నైష్కర్మ్యం పురుషోశ్నుతే''కర్మ చచేయనియెడల నైష్కర్మ్యసిద్ధి పొందజాలడనియు చెప్పబడియున్నది.

''యధానిరంధనో వహ్ని: స్వయోనా వుపశ్యామతి ।
తధా వృత్తిక్షయాచ్చిత్తం స్వయోనా వుపశామ్యతి '' ॥ శ్రుతి ॥

క్రియానాశాద్భవేచ్చితానాశోస్మాద్వాస నాక్షయ: ।
వాసనాపిక్షయో మోక్షస్సజీవన్ముక్తిరిష్యతే ॥ ఆధ్యాత్మికోపనిషత్

బాగుగా మండుచున్న అగ్నిలో పుల్లలు వేయని యెడల, ఆయగ్ని స్వయముగా నెట్లు చల్లారునో అటులనే కర్మలు నశించినందున విచారములు నశించును.చింతలు నశించి నందున వాసనలు నశించును. (జీవన్ముక్తావస్థసిద్ధించును)-దీనిని బట్టి శ్రుత్యభిప్రాయమునకు గీతాభిప్రాయమునకు వ్యత్యాసమము కనబడుచున్నది. ఈ కకారణమువలన కర్మ యనగా మనశ్చలనము అని బోధపడుచున్నది.అనగా ఇదివరలో చెప్పబడిన జ్ఞానమై,శక్తియై,విష్ణువైన మనస్సు కర్మ.ఇట్టి కర్మయందు అకర్మయగు బ్రహ్మమును జూడవలయును అని భావము. బ్రహ్మమునుండి తన ప్రకాశమై,జ్ఞానమై,హంసయైన ప్రజ్ఞానము యొక్క చలనము మనస్సుగనుకను,అది బ్రహ్మమునుండి వేరుకాదు గనుకను, కర్మయందు అకర్మను దర్శించుట అని భావము.ఎట్లనగా సూర్యునినుండి తన ప్రకాశము వేరు కానట్లు వ్యవహారుడయి జీవుడు బ్రహ్మమునుండి వేరుకాదని భావము.

''సామిసర్వగతా సంవిత్ ప్రాణస్పందేనచాల్యలే,
చిత్తైకాగ్రాద్యతోజ్ఞానం ఉక్తంసముపజాయతే ॥
ద్వేబీజే చిత్తవృక్షస్య ప్రాణస్పందన వాసనే,
ఏకస్మిన్ చ తయో: క్షీణేక్షిప్రంద్వేఅపినశ్యత: ॥ ముక్తికోపనిషత్

సర్వత్ర వ్యాపించిన చిత్ప్రభ ప్రాణచలనముచే చలించును. ఆ చలనమే మనస్సని చెప్పబడును. గనుక అట్టి మనస్సు ఏకాగ్రత పొందినందున అజ్ఞానము నశించి జ్ఞానము కలుగును. మరియు చిత్తమనే సంసారవృక్షమునకు రెండు బీజములు గలవు. అవియే ప్రాణ చలనము, వాసన యనునవి. ఈ రెండింటిలో ఏ యొకటి నశించినను, రెండును నశించునను. ఏలయనగా ప్రాణస్పందన వలన మనస్సును, మనస్సుచే వాసనలును, వాసనలచే మనస్సును కలుగుచున్నవి. గనుక మనస్సులేనియెడల దర్శన శ్రవణాదులుండజాలవు. దర్శన శ్రవణములే వాసనలుగా ఏర్పడుచున్నవి. దర్శన శ్రవణాదులు లేని యెడల వాసనలు ఉండజాలవు. మనో బంధనమే కర్మయోగమని చెప్పబడియున్నది.గనుక చిత్తవృత్తుల నిరోధముచేతనే మోక్షము కలుగునని

అంగీకరించి తీరవలెను.

యధార్థమిట్లుండగా,విష్ణువు,శివుడు మొదలగు విగ్రహములందు మనస్సు నిలిపినందున మనస్సు నిలిచినను, భక్తి జ్ఞానము కలిగినట్లు నమ్ముటకు వీలులేదు. ఏలయనగా మెస్మరిజమ్ అనుశక్తిచేత కొన్ని రోగములను ఔషధములు లేకుండ బాగుచేయ గలుగుచున్నారు.వారు ఒక బిందువు పైన మనస్సును నిలిపి అట్టిశక్తిని క్రమముగా సంపాదించుచున్నారు. ఈ మనోశక్తి భక్తి జ్ఞానము కలిగినట్లు నమ్ముటకు వీలులేదు.ఏలయనగా మెస్మరిజమ్ అను శక్తిచేత కొన్ని రోగములను ఔషధములు లేకుండ బాగుచేయగలుగుచున్నారు.వారు ఒక బిందువు పైన మనస్సును నిలిపి అట్టిశక్తిని క్రమముగా సంపాదించుచున్నారు. ఈమనోశక్తి భక్తిజ్ఞానములను అభింపజేయజాలదు.ఏలయనగా పైన చెపి&పన శక్తి తురీయమందున్న శివునియందు ఐక్యము పొందుటలేదు.ఆదికాలములో శివుని యందుండి ఉద్భవించిన శక్తిచేత జగత్తు కలిగినది. ఆ శక్తి శివునియందు లయమును పొందినగాని మాయనశించదు.గనుక ఆశక్తి ఊర్ధ్వగతి కలుగవలెననిన దాని మార్గమును ప్రాణాయామ అభ్యాసము చేసి బాగుచేసి తురీయస్థానమందు దృష్టిని మనస్సును నిలిపి అభ్యసించవలెను.అప4డు శివునియందు శక్తిలయమగును.మార్గమును బాగుచేయని యెడల జ్ఞానశక్తి (Divine Power)ఊర్ధ్వగతిని పొందదు.ఎట్లనగా పక్షవాతముతో పడిపోయిన చేతితో ఆయాపనులు జరుపుటకు వీలులేకున్నది.ఎందువల్లననగా మనోశక్తి సంచరించునాడులు చెడిపోవుటచే.అటులనే జ్ఞానశక్తి(Divine Power)సంచరించుమార్గము చెడిపోవుటవలన ఊర్ధ్వగతి సిద్ధింపక శివసాయుజ్యము సిద్ధింపదు.యోగాభ్యాసముచేత మార్గము బాగుచేసిన ఆశక్తి తురీయునియందు చేర్చిననే భక్తి జ్ఞానములు కలుగును. ఇతరములగు అభ్యాసములచేత కలుగదు.గీతలో ప్రతి అధ్యాయ అవసానమమునందును,'బ్రహ్మవిద్యాయాంయోగశాస్త్రే'అని చెప్పబడియున్నది.అందువలన బ్రహ్మప్రాప్తికి యోగాభ్యాస మవసరమని యుద్దేశమము.

యోగముచేత నివృత్తి కలుగును గనుకనే,కర్మచేయయని యెడల నైష్కర్మ్య సిద్ధికలుగదని భగవానుని యభిప్రాయము.ఏలయనగా కర్మములు రెండు విధమములు :ప్రవృత్తి మార్గము,నివృత్తి మార్గము. "ప్రవృత్తించ నివృత్తించ ద్వివిధం కర్మ వైదికం" మనుస్మృతి.యజ్ఞయాగాది కర్మలని&యు ప్రవృత్తి మార్గమునకు చెందినవి.ఏకర్మవలన నివృత్తి కలుగునో యది నివృత్తి మార్గము గనుకను-యోగముచే చిత్తవృత్తి నిరోధింపబడును గనుకను యోగమార్గమే నివృత్తి మార్గమై యున్నది.ప్రవృత్తి మార్గమగు అజ్ఞానాదులచే,అజా&ఒనరహితమగు బ్రహమ్మమును పొందజాలరు ఎట్లనగా :చీకటిచేత వెలుతురును పొందజాలనటులే. "కథమతసతస్సజ్ఞాయేత్"చిత్తవృత్తులచే కలిగిన వ్యవహారాదులు చిత్తనిరోధముచేతనే నశించును.గాలిచే గలిగిన మేఘమము గాలిచేతనే పోగొట్టబడును.అప్పుడు సూర్యుడు బాగుగా ప్రకాశించును.

యజ్ఞార్థాత్కర్మణోన్యత్ర లోకోయం కర్మబంధన: ।
తదర్ధంకర్మ కౌంతేయ ముక్త సంగస్సమాచర ॥ ॥ గీత ॥

యజ్ఞకర్మలకంటె ఇతర కర్మలచేత యీలోకము బంధింపబడి యున్నది.అందువలన,ఓ అర్జునా ! నీవు యజ్ఞమనే కర్మ నిష్కామమముగా చేయుము.అని శ్రీకృష్ణభగవానుడు చెప్పి యున్నాడు.ఇచట యజ్ఞమనగా దేవతాసంబంధమైన అగ్నిహోత్రాదికర్మలు కావు. ఏలయనగా యజ్ఞాది కర్మలుగూడ బంధహేతువులు గాని మోక్షకారణము కాదని శ్రుతియందు చెప్పబడియున్నది.గనుక యజ్ఞమనగా విస్నువు."యజ్ఞోవైవిస్ను:"విష్ణువనగా మనస్సు."మనోహి విష్ణు:" అందుచేత యజ్ఞమనగా మనస్సును బాహ్యమునుండి మరలించి అంతరర్ముఖమముగా చేయుట అని యర్థమము.అట్లు చేయుటచే ప్రత్యగాత్మకు ఆత్మదర్శనము కలుగును.మరియు'జ్ఞ' శబ్దమునకు తెలివియని యర్థము. అందుచే తెలివియై జ్ఞానమైన ప్రకాశము చక్కగా ప్రకాశించినట్లు చేయుప్రయత్నము యజ్ఞమని తెలియవలెను.మరియయు-

"ఇంద్రియద్వార సంగ్రాహ్యైర్గంధాద్యైరాత్మ దేవతాం ।
స్వయంభక్త్యాసమారాధ్యజ్ఞాతుం సోయంమహామఘ: ॥

ఇంద్రియములు వానివాని వికారముల యందు పోనియ్యక త్రిప్పి ఆత్మనిష్ఠచేయుటయే మహాయాగ మనబడును.అనగా ఇంద్రియముల కేప్రకాశముచేత వికారమములు కలుగునో ఆశక్తిని త్రిప్పి ఆత్మస్థానమందు ప్రవేశపెట్టుటే మహాయాగము.జ్ఞానమనెడి ప్రకాశము ఉపాధులవలన చలించినందున బమిర్ముఖ మగుచున్నది.బహిర్ముఖ నిరోధమము కొరకు చేయు అబ్యాసము యజ్ఞము.కర్మ+యోగం=కర్మయోగం.కర్మయనగా చలనము (శక్తి) యోగమనగా కలయిక.శక్తియైన మనస్సు శివునియందు కలియుట కర్మయోగమని తాత్పరర్యము.అందువలననే గీతలో "యత్సాంఖ్యై: ప్రాప్యతేస్థానంతద్యోగైరపి గమ్యతే ఏకంసాంక్యచ యోగంచ య:పశ్యతి సపశ్యతి"సాంఖ్యముచే (జ్ఞానముచే) యేస్థానము పొందబడునో,ఆస్థానమే యాగముచేకూడ పొందబడును.గనుక సాంఖ్యయోగములు రెండు ఒకేఫలమిచ్చుచున్నందున భిన్నములు కావు అని ఎవరుయెరుగుదురో వారే చూడగలరు.ఇచటి యజ్ఞయాగాది కర్మములకే యోగశబ్ధముపయోగింపబడి యున్నందున అయుక్తముగానే యుండును.ఎందువల్లననగా -కర్తృత్వాద్యహంకారముతో గూడుకొనినదియు,అగుటచే ఆయా దేవత లియ్యగలిగిన ఫలితములే కలుగునుగాని,దానివలన బక్తిజ్ఞానములు కలుగునని శ్రుతి స్మృతులలో నెచ్చటను లేదు."దేవాన్ దేవయజో యాంతి మద్భక్తాయాంతిమామపి"దేవతో పాసకులు దేవతలను పొందుదురు.నాభక్తులు నన్నుపొందుదురు.అందువలన దేవతోపాసనాది కర్మలచే భక్తి కలుగదని గీతలోనే చెప్పబడి యున్నది."యజ్ఞాత్ దేవత్వమాప్నోతి" - స్కఋుతి.దేవతా సంబంధమైన యజ్ఞముచచేత దేవత్వము ప్రాప్తించును."తపోభి: బ్రాహ్మణపదం"తపస్సు చేత బ్రహ్మప్రాప్తి కలుగును.ఇచట తపస్సనగా ముందు వివరింపబడిన ఇంద్రియ మనోనిగ్రమమని యర్థము.మరియు గీతలో 'యత్ సాంఖ్యై: ప్రాప్యతేస్థానం' మరియు శ్రుతిలో "యోగాత్సంజాయతేజ్ఞానం" "జ్ఞానాత్యోగ:ప్రవర్తతే।యోగజ్ఞానపరోనిత్యం సయోగీనప్రణశ్యతి" -త్రిశిఖ బ్రాహ్మణోపనిషత్-"యోగాగ్నిర్దమతిక్షిప్రమశేషం పాపపంజరం।ప్రసన్నంజాయతే జ్ఞానం జ్ఞానాన్నిర్వాణమృచ్ఛతి॥(కూర్మపురాణం). చిత్తవృత్తి నిరోధమైన యోగముచేత జ్ఞానమును,జ్ఞానముచే యోగమును కలుగును.యోగజ్ఞానములు వేరువేరు కాకపోవుటచే యోగజ్ఞానముతో గూడిన యోగినవింపడు.యోగాగ్నిచేత సర్వపాపములను దహింపబడినందున జ్ఞానము ప్రసన్నమగును.అందువలననే జ్ఞానముచేత మోక్షము కలుగనని పైపురాణ తాత్పర్యమైయున్నది.

గీతలోని -"లోకేస్మిన్ ద్వివిధానిష్ఠాపురా ప్రోక్తామయానఘజ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్॥' అను శ్లోకముగూడపైతాత్పర్యమునే

బలపరుచున్నది. ఓఅర్జునా !యీలోకమునందు, అధికారము గలవారికి,అనగా మనశ్శుద్ధిగలవారికి జ్ఞానయోగమును,మనశ్శుద్ధి లేనివారికి కర్మయోగమును,రెండును నాచేత ముందుగానే విధింపబడియున్నవి. శ్రుతియందును-“బంధనం మనసోనిత&యం కర్మయోగస్స ఉచ్చతే ।యతుచిత్తస్య సతతమర్దే శ్రేయసిబంధనం ।జ్ఞానయోగస్సవిజ్ఞేయో సర్వసిద్ధికరశ్శివ:॥ త్రిశికబ్రాహ్మణోపనిషత్తు-యోగాభ్యాసముచే చిత్తవృత్తులు నిరోధింపక ప్రకాశమైన జ్ఞానము నిశ్చలముగా నుండి బ్రహ్మయందు నిలుచుట జా&ఒనయోగము.బ్రమ్మము సర్వత్రగలదు.గననుక సర్వత్ర బ్రహ్మదర్శనము సిద్ధించచును.అందువలననే కర్మయోగముచేచత చిత్తశుద్ధియును పిదప జా&ఒనయోగమును విధింపబడియున్నవి. ఇంకను అనేక శ్రుతి స్మృతులచేత కర్మ యనగా యజ్ఞయాగాది కర్మలు కాదని స్పష్టము. జ్ఞానము చేతనే పరమాత్మ నెరుగవలయును.‘అంతర్ముఖోహంపశ్యామి’ ‘జ్ఞానాదేవతుకైవల&యం’-అనువాక్యములును దీనినే బలపరుచున్నవి.కాని జ్ఞానమనగా,నేను బ్రహ్మమును అని భావించుట మాత్రము కాదు. ఆవిధముగా బ్రహ్మమము నెన్నడును చూడజాలడు.యధార్ధ వస్తుజ్ఞానమువలన-విపరీత జ్ఞానము నశించును-అందువలన అమృతత్వమైన బ్రహ్మమందున్న ఆనందమును అనుభవించును.అట్టి స్థితియందు లౌకికసుఖముల యందు మోహము కలుగదు.ఎట్లనగా,అమృతము అననుభవించచువానికి పాయసాదులను గూర్చిన మమోహముగాని సంకల్పముగాని కలుగదు.ధనవంతునికి దారిద్ర్యమును కోరునట్టి సంకల్పముగాని కలుగదు.ధనవంతునికి దారిద్ర్యమును కోరునట్టి సంకల్పముగాని మోహమముగాని కలుగదుగదా!కాబట్టి సదా చిత్తవృత్తి నిరోధముకొరకు సదా యోగమును అభ్యసింపవలెను.

మంత్రములు-జపములు :-

ఓంకారము,తారకము,హంస,ఇత్యాది మంత్రములు జపించినందున సంసార నివృత్తి కలిగి మోక్షముకలుగునని శ్రుతి స్మృతులలో గలదు.ఓంకారమును తెలిసికొననివాడు బ్రహ్మజ్ఞాని కాలేదనియే స్మృతివాక్యముకూడ కలదు.“ఓంకారంయోనజనాతిబ్రాహ్మణోనభవేత్స:”గాని ఓమ్ అని నోటితో అక్షరమును ఉచ్చరించుటగాని,అక్షరరూపమును ధ్యానించుటగాని ఓం కానేరదు.ఏలయయనగా ఓంకారమునకు,విశ్వ,తైజస,ప్రాజ్ఞ,దురీయ మనెడి నాలుగు పాదములు గలవని శ్రుతి చెప్పుచున్నది.పాదమనగా,“పద్యతే ఇతిపాద:”అనియు స్థానము అనియు అర్థములు గలవు (పాదములచేత గమించుచున్నది గనుక).నేత్రము,కంఠము,హృదయము,తురీయము-యీనాలుగును ఓంకారమగు బ్రహ్మమునకు స్థానములై యున్నవి.

హంసస్వరూపుడగు ప్రత్యగాత్మ జాగ్రదవస్థయందు నేత్ర స్థానమునందు ప్రకావించి, ఇంద్రియాదులతో సంబంధించి, ఇంద్రివయమములద్వారా బాహ్యభోగములననుబవించుటవల విశ్వుడనియు,కంఠస్థానమందుండి, జాగ్రద్వాసనలనుబవించిచుచుతైజసుడనియయు(స్వప్నావస్థ),హృదయమునందు లలయము పొందినందున ప్రాజ్ఞుడనియు చెప్పబడును.“నేత్రస్థం జాగ్రతం విద్యాత& కంఠేస్వప్న సమావసేత్ । సుషుప్తి హృదయస్థంతుతురీయం మూర్ధ్నవస్థిత:” ప్రాజు&ఒడు అని చెప్పుటవలన పూర్తిగా తమస్సుగలవాడని చెప్పవలెను.అందువల్లనే ప్రాజ్ఞునికి వస్తు వివోతాజ్ఞానము లేక యున్నది.ప్రాజ్ఞుడు పూర్తిగా తమస్సుచే ఆవరింపబడినందున వస్తుజా&ఒనము లేదు. ప్రాజ్ఞునిచే గాని, తైజసునిచేగాని(నిద్రావస్థలోగాని,స్వప్నావస్థలోగాని)ఎవరునను వస్తు నిర్ణయమము చచేయలేక జ్ఞానాజ్ఞానములు లేక యుండును. జ్ఞానా జ్ఞాన వివక్షత జాగ్రదవస్థయందే కలుగుచున్నది.పూర్తిగా తమస్సుచేత ఆవరింపబడిన ప్రత్యగాత్మ తమస్సునుండి కొద్దిగా తెరచబడినందున కంఠమువరకకు ప్రకాశించి నందున స్వప్నావస్థయుయను,పిదప బాగుగా తెరువబడుట వలన జాగ్రదవస్థలో నేత్రమువరకు ప్రకావించి ఇంద్రియవముల ద్వారా బహిర్ముఖుడగుటవలన బాహ్యవస్తువులను గ్రహించి బాహ్యవిషయములనుభవించచుటవలన విశ్వుడని చచెప్పబడును. ఈ ప్రకాశమును ఊర్ధ్వముగా ప్రవహింప జేసినందువలన మనలో నుండి ఒకవిధమైన ధ్వని వినిపించును.దానినే ఓమ్ అని పెద్దలు చెప్పుదురు.అకార ఉకార మకారములు ఓమ్ అగునని చెప్పబడియయున్నది.‘అ’ యనగా విశ్వుడనియయు,‘ఉ’ యనగా తైజసుడనియయు,‘మ’యనగా ప్రాజ్ఞుడనియు చెప్పబడియున్నది. ఈ విధముగా చెప్పుట అర్ధవంతముగా కనబడదు. గాని ‘అ’ అని పలుకుటకు మనము నోరు బాగుగా తెరువవలయును. ‘ఉ’ అని పలుకకునప్పుడు వ్యాపకమైనది కొద్దిగ మూయబడి క్రిందకి కంఠస్థానమునకు వచ్చును.‘మ’ అని పలుకునప్పుడు పూర్తిగా మూయబడును.(Lips are closed completely)

‘అ’ యనగా ప్రత్యగాత్మకు వ్యాపకము కలిగి బహిర్ముఖుడై,ఇంద్రియాదులతో సంబంధించి విషయాదులను అనుభవించును గనుక విశ్వుడనియు,ఈప్రత్యగాత్మక్రిందకు అనగా కంఠము నందు గమించినందున ఇంద్రియాదులతో సంబంధము లేక యుండి జాగ్రద్వాసనలు అనుభవించుచుండుటచచే స్వప్న మనియు (తైజస),‘మ’ అనగా ప్రత్యగాత్మ (is closed completely by Maya)అని మనము గ్రహించుట కొరకు పెద్దలు ఈయక్షరములను చెపిపయున్నారు.అంతియయేగాని ఈయక్షరములు విశ్వ,తైజస,ప్రాజ్ఞులు కాజాలవు.మరియు ఓం అనెడి యక్షరవము బ్రహ్మముకాదు. ప్రజ్ఞానస్వరూపమైన బ్రమ్మము ఊర్ధ్వమముగా వెళ్లుచుండగా ఏర్పడు ధ్వనికకే ‘క్షం’ అని చెప్పబడినది.ఎట్లనగా పిల్లికూతను తెలియజేయుటకు, తెలియనివారికి‘మ్యావు’మనియు కాకిశబ్దము విననివారికి తెలియజేయుటకు ‘కా, కా’ యనియు గుర్తులు వ్రాసి తెలియజేయుచున్నారు.అటులనే ఈప్రత్యగాత్మ ఊర్ధ్వముగా వెల్లునపుడు ‘ఓం’ అను ప్రణవము వినిపించును.దానిని ‘ఓం’అను అక్షరములచేత పెద్దలు వ్రాసి చచూపియున్నారు.శ్రుతి గూడ ఇటులే పలుకుచున్నది.“సకృదుచ్చారితమాత్ర ఊర్ధ్వం ఉన్నామ యతీతి ఓంకార:॥ (అధర్వశిరోపనిషత్)“దోఇణతో పాద: యుత్తరస్స ఓంకార: య ఓంకారస్సప్రణవ:, య: ప్రణవ: స సర్వవ్యాపి:” అని అథర్వణ శిరస్సునందు చెప్పబడినది.మరియును “నవద్వారాణి సంయమ్య మనోహృది నిబధ్యత । మూర్ధ్న్యాధాయాత్మన:ప్రానమాస్థితో యోగధరణం । ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్ మామనుస్మరన్ । య: ప్రయాతి త్యజన్ దేహం సయాతిపరమాంగతిమ్” అని గీతలో చెప్పబడియున్నది. ఎవడు సర్వేంద్రియ వ్యాపారములను నిరోధించి మనస్సును హృదయమునందు నిలిపి, ప్రాణవాయువును నిరోధించి,స్థిరమైన యోగమును ఆశ్రయించినవాడై బ్రహ్మవాచకమైన ఓంకారమునుఉచ్చరించిన (అనగా యోగమందు స్థిరుడైనందున) తనలో ‘ఓం’అనబడు ప్రవణము పుట్టును.అట్లు ప్రణవమును పుట్టించి బ్రహ్మయందు ఆ ప్రణవమై ప్రజ్ఞానమును జేర్చి ఎవడు దేహమును విడుచునో వాడు శ్రేష్ఠమైన గతిని పొందును.పతంజలి యోగసూత్రములలో గూడ ఇటులనే చెప్పబడియున్నది.“యోగశ్చిత్తవృత్తి నిరోధ:॥ తదాద్రష్టు స్వరూపేవస్థానం” యోగముచేత చిత్తవృత్తిని నిరోధింపగా ప్రత్యగాత్మకు పరమాత్మయందు నివ్చలస్థితికలుగునని చెప్పుటచే పైగీతాశ్లోకములను గూడ ఇటులనే వ్యాఖ్యా నించవలెను.లేనియెడల అన్యోన్య విరుద్ధాభిప్రాయములు వచు&చను. “తస్యాహం సులబ:పార్ధనిత్యయుక్తస్య యోగిన:” ఎల్లప్పుడును చిత్తనిరోధముగల యోగికి నేను సులభముగా ప్రాప్తమగుదును.

గనుక ప్రత్యగాత్మకు ఊర్ధ్వగతికలిగి ఆత్మయందు ఐక్యము కలుగవలెనంటే ప్రాణవాయువును సదాపైకి త్రిప్పి అభ్యసింపవలయును. ఇట్లు అభ్యసించుకాలమములో ఓం అనుశబ్దము వినిపించును.ఆసమయమునందు అపానగతి నశించును.అపానగతి నశించినందున ప్రానవాయుగతి మరలపుట్టదు. అపుడు గాలి లేని చోట దీపమమువలె నివ్చలముగా నిలచి ఊర్ధ్వముగా హంసస్వరూపుడు గమించచును.(Divine light)అందువలన జీవునికి పరమాత్మయందు ఏకీబావము కలుగును. దీనినే సంధ్యయనగా సంధింపజేయుట (జీవుని పరమాత్మయందు చేర్చుట).“పరమాత్మాత్యనోరేకత్వ జ్ఞానేన తయోర్భేద ఏవ విభగ్నస్సాసంధ్యా”-(పరమహంసోపనిషత్తు) కేవలము జూర్యోదయ, సూర్యాస్తమయాది కాలములో సంధ్యావందనాది జపమములు చేసినందున పైన శ్రుతియందు చెప్పబడిన అర్ధసిద్ధి కలుగనేరదు.

‘హంస’ మంత్రమును జపించినందున సంసారనివృత్తి కలుగుననికూడ వివేకులు చెప్పుదురు. దీనియధార్ధము చాలమందికి తెలియక హంసమంత్రజపమనగా నోటితో హంసయని పలుకటయే యని కొందరును,ముక్కుకొనయందు హంసరాకపోకలు జూచుచుండుటయని మరికొందరును తలంచుచున్నారు.‘హంసహంసేతిమంత్రో యం సర్వజీవైశ్చజప్యతే । గురువాక్యాత్సుషుమ్నాయాం విపరీతో భవేజ్జపః॥(శ్రుతి)హంసహంసఅను జపము సర్వజీవులను నిత్యమును జపించుచునే యుందురు.(అనగా ఉచ్ఛ్వాసనిశ్వాసములు నిత్యమును జరుగుచునేయయయయుండును). గాని గురుముఖత: తెలిసికొని సుషుమ్నయందు విపరీతముగా జపించవలయును అని యర్ధము.విపరీతముగా జపించుటయనగా బయటికి పోవుచున్నదానిని ఊర్ధ్వముగా త్రిప్పి అభ్యసించినందున బ్రహ్మనాడి ముఖమందు బహుసూక్ష్మమైన ద్వారములో ప్రవేశపెట్టవలెనని యర్ధము.ఇట్టి ప్రవేశమువలన జ్ఞానము ప్రకాశించి, అజ్ఞానము నశించి మోక్షముకలుగునని భావింపవలయును.(రా+మ) రామ. దీనినే తారకమని యందురు. ఇందువలన మోక్షము కలుగునని శ్రుతి యందుగలదు.

“రకారం బ్రహ్మరూపం స్యాత్ మకారం శక్తిరుచ్యతే ।
ద్వయోరైక్యం పరబ్రహ్మ రామ ఇత్యభిధీయతే ॥”

కాబట్టి మకారమైన జ్ఞానశక్తి రకారమైన బ్రహ్మమందు లయింపజేయయుట రామ మంత్రార్ధము. తరింప జేయునది గనుక తారకమంత్రము.

“గర్భజన్మ జరామరణసంసారమహద్భయాత్
సంతారయతి తస్మాత్ తారకం” అద్వైతతారకోపనిషత్
“చిత్తం సంజాయ తేజన్మ జరా మరణకారణం” ముక్తికోపనిషత్

గర్భజన్మజరామరణ సంసార మహద్భయమునుండి దాటింపజేయునది గనుక తారకమని యర్ధము.గర్భజన్మాదులకు కారనము మనస్సుగుటచే మనోసంకల్పనావనము చేతనే సంసార భయము నశించును. గనుక అనేక శ్రుతిస్మృతుల ప్రమాణములనుబట్టి యాలోచించినను, చిత్తవృత్తి నిరోధముచేతనే అజ్ఞాననివృత్తియగునని స్పష్టమగుచున్నది గనుక గురువుచే ఉపదేశింపబడిన యోగాభ్యాసమును ముఖ్యముగా నభ్యసించ వలెను. అనుభవము లేనివారివలన తెలిసికొని అభ్యసించిన యెడల అపాయము కలుగును.ఏలయనగా వాస్త్రములు చదివినంతమాత్రాన యోగమార్గము బోధపడదు.అనుభవము చేతనే బోధపడగలదు.మరియు,అనేకవిధమములగు లోకవ్యవహారములందు వ్యవహరించువారికి అనగా పితృ,మాతృ,భ్రాతృ,కళత్రగృహక్షేత్రాదులయందలి మమకారములతోను అనేక తాపత్రయములును,వ్యవహారములను గలవారికిని ఇంద్రియవ్యాపారము అపారమముగా నుండును గనుక బహు సూక్ష్మమైన బ్రహ్మవిసయము అట్టివారికి గోచరించుట అసాధ&యము.ఎట్లనగా జలము నిర్మలమైనను కెరటములతో చలించినప్పుడు నీటిలోని సూక్ష్మవస్తువులను దర్శింపజాలముగదా! వ్యవహారమును విడచినవానికి సూక్ష్మబుద్ధికలుగును. శ్రుతి ‘సూక్ష్మాత్ సూక్ష్మదర్శిభిః’ ‘నాయమాత్మా బలహీనేన లభ్యో నచప్రమాదాత్.తపసావాప్యలింగా’ (ముండకోపనిషత్) శరీరదార్ఢ్యము,మనోదార్ఢ్యము లేనివారిచేతను,కళత్ర పుణ్యక్షేత్రాది ప్రమాదములచేతను,సర్వకర్మలను విడువని తపస్సుచేతను ఆత్మలభ్యముకాదని పైశ్రుత్యర్ధము.తపస్సిద్ధి అనగా సమాధిస్థితిని పొందనివారు యధార్ధమును తెలిసికొనజాలరు. కాబట్టి వారి వాక్యమువిని ఆచరించినందున అంధునికి అంధుడు దారి చూపినట్లు నిష్ప్రయోజనమగును.

⁂ ⁂ ⁂